18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 03 ఫిబ్రవరి 2025 | పేజీలు 12

## వడ్డే ఓబన్న.. ఒక గొప్ప
# స్వాతంత్ర్య సమరయోధుడు..
### ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

**పేరూరులో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే..**

**స్వాతంత్ర్య సమరయోధుడి విగ్రహాన్ని నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం గర్వకారణం...**



**రామగిరి, మేజర్ న్యూస్:** వడ్డే ఓబన్న ఒక గొప్ప స్వాతంత్ర సమరయోధుడు అని రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. ఆదివారం రామగిరి మండలంలోని పేరూరు గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా మహిళలతో కలిసి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ జ్యోతులు బోనాలతో విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి ఆయన్ను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల

మిగతా 3లో

## గాయతి
# విషతుల్యం!




**జనవరిలో తయారు చేసి ఫిబ్రవరి 25న తయారైనట్లు మ్యానుఫ్యాక్టరింగ్ డేట్ వేసిన ఆ సంస్థ**

**పాలు పెరుగు వెన్న నెయ్యి, ఆ సంస్థ తయారు చేసే తీపి పదార్థాలు ఏది తిన్న విషతుల్యమేనటా. నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు వదిలి, ప్రజారోగ్యాన్ని పాతి పెడుతూ ధనమే పరమావధిగా ఆ సంస్థ నడుస్తోందని తెలిసింది. భారీగా పబ్లిసిటీతో ప్రకటనలు గుప్పించే ఆ సంస్థ, కనీస ప్రభుత్వ నిబంధనలు కూడా పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తున్నదని తెలిసింది.**

- విషతుల్య ద్రవపదార్థాలు యథేచ్ఛగా ప్రజలకు పంపిణీ
- చోద్యం చూస్తున్న సంబంధిత శాఖ అధికారులు
- మామూళ్ల అధికారులు తమనేమి చేయలేరంటున్న యాజమాన్యం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** కాలం చెల్లిన విషతుల్యమైన ద్రవపదార్థాలను యథేచ్ఛగా ప్రజలకు పంపిణీ చేస్తున్నా, సంబంధిత శాఖల అధికారులైన ఫుడ్ సేఫ్టీ మొదలు తదితర అధికారులు ఎందుకో మరి చర్యలకు వెనుకడుగు వేస్తూ ఉండడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇది ఇలా ఉండగా ఆ సంస్థ ప్రతినిధులు ఏకంగా తమ జోలికి ఎవరూ రారని, తమ అక్రమాలకు అడ్డు లేదని, తాము సమర్పించు కునే మామూళ్లు ఆ సంబంధిత అధికారులకు చేరుతున్న కారణంగానే తమ జోలికి ఎవరూ రారని తమ నేమి చేయలేరనే అహంతో విర్రవిగుతున్నారని తెలిసింది.

**ఉదాహరణకు మచ్చ కు ఒకటి...**

ఆ పాల సంస్థ తయారుచేసిన ప్యూర్ ఘీ అదేనండి స్వచ్ఛమైన నెయ్యి అంట. ఒకసారి ఈ కథనంలో పొందుపరచిన ఆ నెయ్యి బాక్సును ఒకసారి పరిశీలిస్తే ఆ సంస్థ ద్రవపదార్థాలు ఎంతటి విష తుల్యమో మీకే అర్థమవుతుంది. 910 గ్రాముల నెయ్యి ఖరీదు 805 రూపాయలు. ఇది బాగానే ఉంది అనుకోండి. అయితే ఇక్కడే అసలు తిరకాసు దాగి ఉంది. ఇందులోని మ్యానుఫ్యాక్చరింగ్ డేట్ చూస్తే ఎవరికైనా దిమ్మతిరిగి బొమ్మ కనపడాల్సిందే. ఏకంగా మ్యానుఫ్యాక్చరింగ్ డేట్ ఫిబ్రవరి 25 అని రాశారు. ఎప్పుడు ఫిబ్రవరి 25 ఎప్పుడు ఫిబ్రవరి 2, అది కూడా

02




### ఆయకట్టు భూములకు
## నీటి సమస్య పరిష్కారం

**బుక్కపట్నం మేజర్ న్యూస్:** నీటి ఊత వీధులన్నీ రోత రోత అనే న్యూస్ ను నేటి దినపత్రిక సూర్యనందు ప్రచురించగా స్పందించిన ఇరిగేషన్ అధికారులు తాత్కాలిక ప్రాతిపదికన చిన్న కాలువ ద్వారా రోడ్డుమీద నీరు నిలవకుండా చర్యలు చేపట్టారు. బుక్కపట్నం చెరువు ఆయకట్టు భూములకు నీరు నిలిపివేయగానే శాశ్వత ప్రాతిపదికన కాలువలను పునరుద్ధి స్తామని, భవిష్యత్తులో ఇలాంటి సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలియజేశారు సమస్య తీర్చిన సూర్య పత్రికకు ప్రజలు అభినందనలు తెలియజేశారు.



## యూ ట్యూబర్
# ఓవర్ యాక్షన్!!

**వ్యక్తిగత పబ్లిసిటీ, సంపాదన కోసం చిల్లర పనులు**

**విసుగు చెందుతున్న ప్రజానీకం**

**స్మశాన వాటికలోను ఫ్రాంక్ వీడియోపై జనాగ్రహం**

**ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రముఖులు**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** లోన లొటారం పైన పటారం. మేడిపండు లాగా నటిస్తూ. వ్యక్తిగత పబ్లిసిటీ సంపాదన కోసం ఓ యూట్యూబర్ చిల్లర వేషాలు వేస్తున్నారని తెలిసింది. వ్యక్తిగత పబ్లిసిటీ సంపాదన కోసం ఈయన ఆఖరికి స్మశానవాటికలను కూడా తెగ వాడేసుకుంటూ క్యాష్ చేసుకుం టున్నాడట. ఈ బరితెగింపు చిల్లర వేషాలతో నెలసరి రూ. లక్షల్లోనే ఆర్జిస్తున్నాడని సమాచారం. బాహ్య ప్రపంచానికి మాత్రం బాగా నవ్విస్తున్నానని చెప్పుకునే ఆయన యూట్యూబ్ ప్రసారాలు ఎందరికో, పలువురు ప్రముఖులకు తీవ్ర ఆగ్రహానికి గురిచేసాయని తెలిసింది. రోడ్లపై అన్ని వర్గాల ప్రజలను

మిగతా 2లో

### రథసప్తమికి ముస్తాబవుతున్న..
# బూదగవి సూర్య దేవాలయం

### ఆదివారం ఆదిత్యునికి ప్రత్యేక పూజలు



దక్షిణాభిముఖముగా వెలసిన ఆదిత్యుని మూలవిరాట్



బూదగవిలో వెలసిన ప్రసిద్ధ సూర్య దేవాలయం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** 13వ శతాబ్దం చోళ రాజుల కాలంలో నిర్మితమైన, మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెలసిన సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం ఆలయం అర్చకులు ప్రకాష్ స్వామి బూదగవి సూర్య దేవాలయంలో కొలువైన ఆదిత్యుని మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువ జామునే సూర్యనారాయణ స్వామి మూలమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించి, సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించారు. అనంతరం సూర్యనారాయణ స్వామి వారికి ప్రీతి పాత్రమైన తైలాభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు జరిపారు. రేపు మంగళవారం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సూర్య నారాయణ స్వామి సేవా సమితి అధ్యక్షులు చిత్రగుడి చిరంజీవి, ప్రతినిధి మహేంద్ర గౌడ్ ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

03

## అగ్ని ప్రమాదానికి గురైన చీని తోట..
## దాదాపు రూ.10 లక్షలకు పైగా పంటనష్టం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నరసాపురం గ్రామానికి చెందిన మహిళా రైతు శిల్పకు చెందిన చీని తోటలో అగ్నిప్రమాదం సంభవించి దాదాపు పది లక్షల పైగా పంటనష్టం వాటిల్లింది. మహిళ రైతు తెలిపిన వివరాలు మేరకు ఐదు ఎకరాలలో చీని చెట్లను పెట్టడం జరిగిందని ఆరు సంవత్సరాల పంట ను కాపాడుకుంటూ వచ్చామని పంట చేతికొచ్చే సమయంలో గాలులకు విద్యుత్ వైర్లు చెట్లకు తగిలి అగ్ని ప్రమాదం సంభవించిందని, దాదాపు 680చెట్లు అగ్నికి ఆహుతయ్యాయయని తోటలో ఉన్న డ్రిప్ వైర్లు, డ్రిప్పు పరికరాలు కాలిపోయాయని దాదాపు పది లక్షల పైగా పంట నష్టం వాటిల్లిందని మహిళా రైతు వాపోయారు.

## ఈ నెల 18న జరుగు ఛత్రపతి శివాజీ జయంతి గోడ పత్రికలు విడుదల

### ముఖ్య అతిథిగా హిందూ టైగర్ చికోటి ప్రవీణ్ రాక



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 18వ తేదీన మంగళవారం గుంతకల్లు పట్టణంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూ టైగర్ చికోటి ప్రవీణ్ పాల్గొంటారని, అందుకు సంబంధించి ఆదివారం హైదరాబాదులో వారి ఫామ్ హౌస్ లో చత్రపతి శివాజీ జయంతికి సంబంధించిన గోడ పత్రికలను వారి చేతులు మీదుగా విడుదల చేయడం జరిగింది. కావున ఫిబ్రవరి 18 తేదీన మంగళవారం జరగబోయే శివాజీ జయంతి భారీ బైక్ ర్యాలీకి హిందూ యువతి, యువకులు, హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంజుల వెంకటేష్, భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు అనంతపురం మొండ్ల కేశవ జిల్లా కార్యదర్శి ఏపి చక్రపాణి, కురువ పురుషోత్తం, జనసేన మండల అధ్యక్షులు గుంతకల్లు లింగేశ్వర్, తదితరులు పాల్గోన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కాలవ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం జక్కల వడికి గ్రామంలో జరిగిన పెళ్ళి వేడుకల్లో రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో మీ దాంపత్య జీవితం అన్యోన్యంగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కణేకల్ మండలం కన్వీనర్ లాలెప్ప, చెరువు సంఘం ప్రెసిడెంట్ బీటీ రమేష్, హనుమంతప్ప, ఎర్రిస్వామి, రఘునాథ్ రెడ్డి, ఎర్రిస్వామి రెడ్డి కవిట్టు మాబు బెనకల్ రమేష్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూ ట్యూబర్ ఓవర్ యాక్షన్!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆడుకోవడమే కాకుండా, బీద బిక్కి రైతులు కనిపిస్తే వారితోను చెలగాటం ఆడుతున్నారని తెలిసింది. స్మశాన వాటికలో వీడియో ఈయన ఓవరాక్షన్ వీడియోలు ఎలా ఉంటాయంటే ఏకంగా ఎందరో చనిపోయి న తర్వాత కూడా ఆత్మగౌరవాన్ని పంచే స్మశాన వాటికలను సైతం వదలకుండా మందు తాగుతూ చిల్లర వీడియోలు చేయడంపట్ల తీవ్ర దుమారం రేగుతోంది. ఇటీవల ఈ యూట్యూబర్ స్మశాన వాటికలో చేసిన వీడియో చాలా వైరల్ అయింది. ఈయనపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజా కుల సంఘ నాయకులు సైతం కోరుతున్నారు. అలా కాకుండా కొందరు కేవలం క్షమాపణ చెప్పించి తప్పించాలనే ప్రయత్నాలు కూడా చేస్తున్నారని సమాచారం. మరోసారి మరొకరు ఇలా పిచ్చి,పిచ్చి వీడియోలు చేసి ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరిం చకుండా ఉండాలంటే కచ్చితంగా ఈయనపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 20సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

### గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2003-04 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలియక ఆదివారం నిర్వహించారు. 2003-04లో పదవతరగతి పాసైన తర్వాత ఏదో ఒక సందర్భంలో కలిసిన వాళ్ళు కొంతమంది ఉంటే మరో కొంతమంది విద్య, ఉపాధి. వివాహం మరియు ఇతర కారణాలతో ఎక్కడెక్కడికో వెళ్లి స్థిరపడటం జరిగింది. ఈ 20 సంవత్సరాలలో జీవన పోరాటంలో విద్యా, ఉద్యోగం, పెళ్లి, పిల్లలు బాధ్యతలలో మునిగి తేలిన మనం ఒక రోజుని మరలా మన మిత్రులతో, చదువు చెప్పిన ఉపాధ్యాయులతో గడిపి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొనే అపూర్వ అవకాశం.. ఈ ఆత్మీయ కలయిక. వారి వారి కుటుంబాలతో సహా పాల్గొని ఈ రోజునీ మన జీవితాలలో మరో మధుర జ్ఞాపకంగా మల్చుకున్నామన్నారు. మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ మల్లారెడ్డి అధ్యక్షతన ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం పాఠశాల ప్రాణాంగంలో సందడిగా నిర్వహించారు. ముందుగా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పురవీధుల గుండా పూలమాలవేసి కేరళ వారి వాయిద్యాలతో ఊరేగింపుగా పాఠశాల వరకు తీసుకువెళ్లారు అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పూలమాలు వేసి శాలువ కప్పి మెమోటాలు అందజేసి ఘనంగా సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు, అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ 2003-04 పూర్వ విద్యార్థులు పాఠశాలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. అందులో జనవరి 31వ తేదీ పాఠశాల ఆవరణంలో సరస్వతి మందిరము కట్టించి సరస్వతి దేవి విగ్రహాన్ని మరియు విఘ్నేశ్వరుని విగ్రహాలను ప్రతిష్టాంప చేశారని దాదాపు 6 లక్షల వరకు ఖర్చు పెట్టడం జరిగిందని, ఇలాంటి విద్యార్థుల గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తల్లితండ్రుల తర్వాత విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు దైవంతో సమానమని గురువులు నేర్పిన విద్యా సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా వివిధ ఉద్యోగాలు స్థిరపడి ఎంతో సంతోషం గడుపుతున్నామని తెలిపారు. అనంతరం ఎక్కడెక్కడో ఉన్న వారంతా ఇక్కడ చేరుకుని ఎంతో సంతోషంగా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆప్యాయంగా పలకరించుకుంటూ పాఠశాల ప్రాణంగామంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, పిడి రాజశేఖర్ 2003-04 సంవత్సరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు వెంకటేశులు శంకర్, గోవర్ధన, వెంకటరమణ, మదన్మోహన్, నారాయణరెడ్డి, ఈశ్వరప్ప, శివానంద, వీరన్న, మల్లికార్జున, నాగేంద్ర, రాంబాబు, శ్రీనివాసులు, సీతారాం ప్రసాద్ ,మహాలక్ష్మి శైలజ, వీణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు సాంస్కృత కార్యక్రమలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి మధ్యాహ్నం విందు భోజనం ఆరగించారు. ఈ కార్యక్రమంలో బిల్లే నవీన్ నాగమోహన్, ఎర్రిస్వామి, రాజు, సురేష్, నవీన్, ధనుంజయ, నాగార్జున, పిట్టర్ శివ 2003-04 పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌లో వినతులను స్వీకరించిన ఆర్థిక మంత్రి కేశవ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక తెదేపా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజాదర్బార్ లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ప్రజా దర్బార్ కు హాజరైన ప్రజల నుంచి మంత్రి కేశవ్ వినతులను స్వీకరించారు. ఉరవకొండ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతులను సమర్పించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించిన ఆర్థిక మంత్రి వాటిని పరిశీలించి, సమస్య పరిష్కారానికి చొరవ చూపుతామని ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజా దర్బార్‌కు పెద్ద ఎత్తున తరలివచ్చిన తెదేపా నాయకులు, కుల సంఘాలు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను శాలువలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గం నుంచి బాధిత ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి స్వర్ణోత్సవ కార్యక్రమాలు

### వైభవంగా రాజగోపురం, కన్యకాపరమేశ్వరి గోపుర కలశ ప్రతిష్ఠ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో క్రోధినామ సంవత్సర మాఘ శుద్ధ పంచమి ఆదివారం కార్యక్రమాలు వేద పండితులు, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సభ్యులు, మహిళలు పాల్గొని ఉదయం 7:30 నిమిషాలకు ఆదివాస హోమము, ప్రతిష్ట హోమము, 10గంటలకు బెలుగుప్ప ఆర్యవైశ్య ఆడపడుచులకు వడి బియ్యం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య దంపతులు, ఆర్యవైశ్య సభ్యులు వేద పండితులచే 10:05 నిమిషాలకు శుభ మీన లగ్నం నందు రాజగోపురం ప్రతిష్ట కార్యక్రమం కనుల విందుగా నిర్వహించారు. 11:10 నిమిషాలకు కన్యకాపరమేశ్వరి గోపుర కళశ ప్రతిష్ట అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులకు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు భోజనము సౌకర్యం కల్పించారు. మధ్యాహ్నం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఉత్సవ విగ్రహంను పూలతో అలంకరించిన వెండి రథంలో పురవీధులలో మేళతాళాలతో కోలాటాలతో ఊరేగించారు. సాయంత్రం 5:30 నిమిషాలకు తత్వ హోమము, కళాహోమము శాంతి హోమము, ప్రాయశ్చిత్త హోమము, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు ఆర్యవైశ్య కులస్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెనుకబడిన ప్రాంతంలో విరబూసిన విద్యా కుసుమాలు

### మోడల్ డీఎస్సి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన డీఎస్సి అభ్యర్థులు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** రాయలసీమలో అత్యంత వెనుకబడిన ప్రాంతం అనగానే గుర్తు వచ్చే ప్రాంతం కళ్యాణదుర్గం. ఇలాంటి ప్రాంతంలో విద్యా కుసుమాలు ప్రతి పరీక్షల్లోను రాణిస్తున్నారు. ప్రతిభావంతులను వెలికితీసి ఉద్యోగాలలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రయోగాత్మకంగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ మోడల్ డీఎస్సి పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్ష ద్వారా అభ్యర్థుల్లో భయాన్ని పోగొట్టి వారికి ఆత్మస్థైర్యాన్ని నింపింది. దీని ద్వారా ఇన్ఫినిటీ చారిటబుల్ చైర్మన్ బద్దేనాయక్‌కి విద్యా వ్యవస్థ పట్ల ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు. అలాగే ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 19 జనవరి 2025 న నిర్వహించిన ఎగ్జామ్ ఫలితాలను నిన్నటి రోజు విడుదల చేయడం జరిగింది. ఆదివారం టాప్ 50 ర్యాంకర్స్ జాబితాను ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ట్రస్ట్ ఛైర్మెన్ బద్దేనాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల చేత విడుదల చేయడం జరిగింది. టాప్ లో 80మార్కులకు గాను 57.5మార్కులు ఫస్ట్ ర్యాంక్ సాధించిన బోయ వీణ, రెండో ర్యాంక్ సాధించిన జె. జ్యోతి 55.5మార్కులు, మూడో ర్యాంక్ సాధించిన ఎన్. తిమ్మప్ప 55మార్కులు ర్యాంక్ సాధించి ప్రతిభ కనబరించారు. త్వరలో టాప్ 50ర్యాంకర్స్ వచ్చిన అభ్యర్థులకు ట్రస్ట్ వార్షికోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి ముఖ్య అథితుల చేతుల మీదుగా ప్రైజ్ మనీ అందజేస్తామని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

## 4న ఆర్ట్స్ కళాశాల మైదానంలో సామూహిక సూర్య నమస్కారాలు...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రథసప్తమిని పురస్కరించుకొని ఈనెల 4వ తేదీన ఆర్ట్స్ కళాశాల బాస్కెట్బాల్ మైదానంలో ఉదయం 6 గంటలకు సామూహిక సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివేకానంద యోగ కేంద్రం ఎం రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రత్యక్ష దైవం సూర్యభగవాన్ని ఆరాధించుకుంటూ 108 రౌండ్లు 12 రకాల ఆసనాలతో కూడిన సూర్య నమస్కారాలు ఆచరించబడతాయన్నారు. వేడుకలకు యోగ సాధకులతో పాటు సూర్య నమస్కారాలపై ఆసక్తి ఉన్నవారు హాజరుకావాలని కోరారు.

## గాయతి విషతుల్యం !!

▸▸ మొదటి పేజీ తరువాయి

'మేజర్ న్యూస్'కు ఈ పదార్థం గురించి ఓ రెండు రోజుల కిందటే అత్యంత విశ్వసనీయ వర్గాలు సమాచారం అందించాయి. దీన్ని బట్టి పరిశీలిస్తే ఆ సంస్థ పదార్తాలు ఎంత విష తుల్యమో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఈ ఒక్కటే కాదు ఆ సంస్థ తయారు చేసే ఆ పదార్థాలపై నిజాయితీగా పనిచేసే ఏ ఉన్నత దర్యాప్తు అధికారి వెళ్ళినా మరెన్నో విషయాలు వెలుగు చూసే అవకాశం ఉందని తెలిసింది.

# వడ్డే ఓబన్న ఒక గొప్ప
# స్వాతంత్ర్య సమరయోధుడు...

▸▸ మొదటి పేజీ తరువాయి

సునీతమ్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల జిల్లాలోని, సంజామల మండలం, నొస్సం గ్రామంలో 1807సం, జనవరి 11న జన్మించి, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని సవాల్ చేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి మిత్రుడు, జీవితంలోను, పోరాటంలోను, మరణంలోను స్నేహితుడి వెంట నిలిచిన వీరుడు వడ్డే ఓబన్న. నరసింహారెడ్డి, ఓబన్నల మిత్రత్వం చిన్ననాడే మొదలై, మరణం వరకు కొనసాగింది. కరువు, కాటకాలతో పంటలు పండకపోయినా.. బలవంతంగా రైతులనుంచి శిస్తు వసులు చేస్తూ, వస్తుమార్పిడికి విరుద్ధంగా డబ్బులు కట్టాలంటూ హింసించడానికి వ్యతిరేకంగా 1845లో సైరా.. నరసింహారెడ్డి నాయకత్వంలో మొదలైన ఉద్యమంలో వడ్డే ఓబన్న తన స్నేహితుడికి బాసటగా ముందు వరుసలో నిలిచారు. ఈ పోరాటంలో చివరకు పోరాడి.. 39ఏళ్ల వయసులో వీర మరణం పొందారు.. వడ్డే ఓబన్న ఒక గొప్ప స్వతంత్ర సమరయోధుడు. అందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వడ్డే ఓబన్న త్యాగాలను గుర్తు చేసుకుంటూ జనవరి 11న ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. అలాంటి స్వతంత్ర



సమరయోధుని విగ్రహాన్ని రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, పేరూరు గ్రామంలో ప్రతిష్టించడం మనకు గర్వకారణం అంటూ ఓబన్న విగ్రహావిష్కరణ అనంతరం వడ్డెర కులస్థులను రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ అభినందించారు.. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల సంఘం రాష్ట్ర కన్వీనర్ వెంకట్, వడ్డెర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు అంజినప్ప, వడ్డెర్ల మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవర్ల మురళి,టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, కన్వీనర్ సుధాకర్, మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, పేరూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డెర్ల సుబ్బు, కాంట్రాక్టర్ అంజి, శీను, వడ్డే పెద్దప్ప, రామాంజి, శ్రీనివాసులు, హరి, వడ్డెర సంఘం నాయకులు, టిడిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రథసప్తమికి ముస్తాబవుతున్న..
# బూదగవి సూర్య దేవాలయం

▸▸ మొదటి పేజీ తరువాయి

భక్తుల సహకారంతో ఇదివరకే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి సూర్యనారాయణ స్వామి దర్శనార్థం వచ్చిన భక్తజనానికి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టారు. వేలాదిగా తరలివచ్చే భక్తజన రద్దీ నియంత్రణకు ఆలయ ముఖ ద్వారం వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఇప్పుడిప్పుడే వేసవి ఎండలు తీవ్రమవడం తో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు, షామియానాలు ఆలయ ప్రాంగణంలో సిద్ధం చేశారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదిత్యుని దర్శనార్థం వచ్చిన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ, తాగునీటి వసతి ప్రతి ఏటా ఇక్కడ ఆనవాయితీగా కొనసాగుతోంది. రెండు రోజుల రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా నేడు శుద్ధ షష్టి సోమవారం సాయంత్రం 6.30 నిమిషములో నుంచి రాత్రి 9 గంటల వరకు మహాగణపతి పూజ, గంగపూజ, గోపూజ, పుణ్యాహవాచనం, దేవ నాంది పూజ, పంచగవ్యప్రాసన, రక్షాబంధన, రుత్విక్ వరణం, దేవత ఆవాహన ఆరాధన, నవగ్రహ ఆరాధన, కళాశాపన, ప్రధాన దేవత వాహన పూజ, దీక్ష హోమం, మూల మంత్ర జపములు, ఏకావర్తి మహాగణపతి, నవగ్రహ, మృత్యుంజయ, మూల మంత్ర హోమములు, మంత్రపుష్పం, అష్టావధానసేవ, మహా మంగళహారతి తదుపరి భక్తులకు తీర్థ ప్రసాద



వినియోగం జరుగును. రేపు మంగళవారం రథసప్తమి సందర్భంగా ఉదయం 5:00 నుంచి 7 గంటల వరకు ప్రాతః కాల షోడ శోపచార పూజ, ఈశ్వరునికి పంచామృతా భిషేకం, రుద్రాభిషేకం, అనం తరం సూర్యునికి మహాసౌర పూర్వక అరుణ రుద్రాభిషేకం, మహా మంగళహారతి తదుపరి ఉదయం 7గంటల నుంచి 9.30 నిమిషముల వరకు శ్రీ ఛాయా ఉష సమేత సూర్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం వేడుకగా జరుగును. తదనంతరం శ్రీ మహాగణపతి హోమం, నవగ్రహ, మృత్యుంజయ, ఆయుష్య, రుద్ర స్వాహాకార హోమం, మహా సౌర పూర్వక అరుణ హోమం, దుర్గా సూక్త హోమం, మహా పూర్ణాహుతి, భక్తులకు తీర్థ ప్రసాద వినియో గం ఉండును.

**ఆలయ నిర్మాణ విశిష్టత :** ఈ దేవస్థానం నిర్మాణం మూడు రాళ్లచే నిర్మించబడి ఉండటం ప్రత్యేకమైన విశిష్టతతో కూడిన దేవాలయం. శ్రీ సూర్యనారా యణ స్వామి ప్రతిరోజు మూడు రూపాలలో దర్శనమిస్తారు. ఉదయం బ్రహ్మ రూపం, మధ్యాహ్నం మహేశ్వరుడు, సాయంత్రం స్వయం విష్ణు రూపంలో భక్తులకు దర్శనమిస్తారని ప్రతీతి. భూమండలంలో కొలువైన ముక్కోటి దేవతామూర్తులలో ఏ దేవున్ని అయినా మనం వివిధ రకాలుగా శిలా రూపంలో, లేదంటే విగ్రహ రూపంలో పూజిస్తాము. కానీ మనకు ప్రత్యక్షముగా కనిపించే ఏకైక దైవం శ్రీ సూర్యనారాయణ మూర్తియే.

# శ్రీ చైతన్య పాఠశాలలో భక్తిశ్రద్ధలతో
# వసంత పంచమి వేడుకలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం కోర్ట్ రోడ్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో వసంత పంచమి వేడుకలను ఏజీఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. మాఘమాసము ప్రారంభంలో వచ్చే పంచమి రోజున మనము సరస్వతి దేవి జన్మదినమని బ్రహ్మపురాణం ప్రకారం చదువుల తల్లి సరస్వతీదేవి ఆ రోజునే జన్మించిందని ఆ రోజున పిల్లలందరికీ అక్షరాభ్యాసం చేసినట్లయితే మంచి ఉన్నత విద్యావంతులు నమ్మకం చాలామంది తల్లిదండ్రులలో ఉందన్నారు. అందుకే ఆ రోజునే చాలామంది పిల్లలకి అక్షరాభ్యాసం కూడా చేయిస్తారు. ఇది ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాలలో ఎక్కువగా పాటిస్తారని, ఈ రోజున అన్నప్రాసనకి అక్షరా




భ్యాసానికి ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారన్నారు. ఇళ్లలోనే కాకుండా పాఠశాలలోనూ కళాశాలలోనూ సరస్వతీ పూజ నిర్వహిస్తారు అని తెలిపారు అంతేకాకుండా సుబ్బారెడ్డి చేతుల మీదుగా కొంత మంది విద్యార్థులకు పాఠశాల ఆవరణంలో అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదం డ్రులు ప్రిన్సిపాల్ తబస్సుం అకాడమిక్ కో ఆర్డినేటర్ ఇర్షాద్ ఏవో గోపాల్, డీన్లు సిరాజుద్దీన్ అప్పలనాయుడు ప్రైమరీ భారతి ప్రైమరీ కోఆర్డినేటర్ పూజ పాల్గొన్నారు.



## గుండు నాగప్ప స్వామికి ప్రత్యేక అలంకరణ

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు చోళ సముద్రం గ్రామాల మధ్యలో ఉన్న గుండు నాగప్ప స్వామి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆదివారం అన్నదాన కార్యక్రమం తో ముగించారు. ఈ సందర్భంగా కోర్రకోడు గ్రామ భక్తజన బృందం మాట్లాడుతూ స్వామివారి నాగలకట్టకు, నీటి వసతిని, ఆలయ ప్రాంగణమంతయు విద్యుత్ లైట్‌లతో భక్తులు ఇచ్చిన విరాళాలతో వివిధ గ్రామాల ప్రజలు సహాయ సహకారాలతో గుండ నాగప్ప స్వామి ఆలయం ప్రాంగణ మంతయు భక్తులు విరాళాలతో నిర్మించడం జరిగిందని, ఆదివారం ఉదయం నుండి తండోపతండాలుగా వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గుండు నాగప్ప స్వామి ఆలయం అభివృద్ధికి సహాయం చేసిన దాతలు అందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుతున్నట్లు వారు అభిప్రాయపడ్డారు.

## రేపు కుందుర్పిలో రాతి దూలాల లాగుడు పోటీలు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో మంగళవారం రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మ రథోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఆవరణంలో రాతిదూలాల లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.30000లు, ద్వితీయ బహుమతి రూ.20000 లు, తృతీయ బహుమతి రూ.10000లు అందిస్తున్నామని ఆసక్తి కలిగిన వారు రూ.500లు ప్రవేశ రుసుము చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలి. వివరాలకు 9985695937, 9789823407, 7680844267, 9160738009 నెంబర్లు సంప్రదించండి.



## రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్.ఇ.ఎఫ్ ) జిల్లా ప్రెసిడెంట్‌గా టి రాజా రమేష్ నియామకం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లాలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ను బలోపేతం చేయడానికి, ఉద్యోగుల సమస్యలు పరిష్కారము కోసం, ఉద్యోగులకు ప్రభుత్వ పరంగా దక్కవలసిన హక్కుల సాధన కొరకు, ఉన్నత ఉద్యోగాలలోను, జిల్లా అధికారుల నియామకాలలో రిజర్వేషన్ వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించేందుకు ఒక బలమైన వేదిక అవసరం ఉంది. ఇలాంటి తరుణంలో జిల్లాలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ ఉద్యోగులను ఒక తాటిమీదకు తీసుకొని వచ్చే కార్యక్రమంలో భాగంగానే రాయలసీమ కమిటీ మరియు జిల్లా కమిటీ ని ఆర్.పి.ఎస్, ఆర్.ఇ.ఎఫ్ వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు, ఆర్.ఇ.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఆర్ నారాయణ నాయక్, ప్రకటించడము జరిగింది.

**జిల్లా అధ్యక్షులుగా, టి రాజా రమేష్, కో కన్వీనర్లుగా :-** రాష్ట్ర కో కన్వీనర్లుగా జి.శ్రీనివాసులు, మద్రిస్వామి మావిటీ శ్రీరాములు రాయలసీమ కో కన్వీనర్ డి వరధరాజులు జిల్లా కో కన్వీనర్ స్వరూప్ లను సమావేశంలో ఏక గ్రీవంగా నియమించడము జరిగింది. ఈ సమావేశంలో రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ముఖ్య నేతలు, రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ముఖ్య నేతలు, ఆర్ పి ఎస్ యువత రాష్ట్ర అధ్యక్షులు జి.వి.ఉజ్వల్, ఈశ్వరయ్య, కె ఎన్ మూర్తి ఆడిటర్, వాజిద్ బాషా పాల్గున్నారు. భవిష్యత్తు ప్రణాళిక కోసం, ప్రతి జిల్లా లో రిజర్వేషన్ ఉద్యోగుల కమిటీ ల ఏర్పాటు కోసం వీరు కృషి చేయడం జరుగుతుంది. ఎన్నికయిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్ నగేష్‌కు డాక్టరేట్ ప్రదానం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ మనోజ్ కుమార్ అధ్వర్యంలో ఎ స్పేషియో టెంపోరియల్ డేటా అనాలసిస్ యూజింగ్ డేటా మైనింగ్ అండ్ మెషిన్ లర్నింగ్ అనే అంశంపై పరిశోధన చేశారు. దీనిలో భాగంగా పలు ఇంటర్నేషనల్ అండ్ నేషనల్ శీర్షికలు ప్రచురణ చేశారు. అంతేకాకుండా పాన్ ఇండియా ఐకానిక్- 2024, అకడమిక్ ఎక్సలెంట్, రీసర్చ్ ఎక్సలెంట్ అవార్డు -2024 అందుకున్నారు. ఇందుకు ప్రోత్సహించిన అధ్యాపకులకు, పరిశోధక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## శాప్ చైర్మన్ రవి నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగు యువత అధికార ప్రతినిధి శిరిశాల రాంబాబు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా విచ్చేసిన శాప్ చైర్మన్ రవి నాయుడు ని తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధికార ప్రతినిధి శిరిశాల రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ సమక్షంలో స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఆయన చైర్మన్ రవి నాయుడుకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల భరతనాట్య ప్రదర్శన




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగర శివారులో ఉన్న శిల్పారామం శ్రీ నృత్య కళా కేంద్రంలో నృత్య గురువు, సంధ్యామూర్తి శిష్య బృందం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన భరతనాట్య నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఇందులో పుష్పాంజలి, గజవదన, ఇదిగో భద్రాద్రి, గోవింద గోవింద అని కొలువరో, వినరో భాగ్యము విష్ణు కథ, నగుమోము, గుమ్మని ఏది శృతి, నమామి, దిం తన ధిరణ లకు శిష్య బృందం నితీష, నివాన్వి, భార్గవి, దీక్షిత, హర్షవర్ణ, మాన్విత, వైష్ణవి, హిమ వర్ష, మేఘన, వేదాన్విత, దర్శిని, హిమ శ్రీ నృత్యం ఎంతో ఆకట్టుకుంది. నృత్య ప్రదర్శనను వీక్షకులు తిలకించి ప్రశంసించారు.

## నేడే శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవం



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కుందుర్పిలో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరిగే శ్రీ వెంకటేశ్వం స్వామి బ్రహ్మోరతోత్సవ కార్యక్రమం సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త సత్యనారాయణ శాస్త్రి, గ్రామ సర్పంచ్ మారుతీశ్వర రామ్మూర్తి పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం వసంతపంచమి రోజున మధ్యాహ్న ఒంటిగంటకు బ్రహ్మి ముహూర్తంలో బ్రహ్మీరథోత్సవాన్ని లాగి అనంతరం రాత్రి 12గంటలకు భూలోత్సవంలో భాగంగా గ్రామ ప్రధానవీధుల గుండా రథాన్ని లాగి భక్తులు మొక్కుబడులు తీర్చుకుంటారు.

## జడ్‌పిహెచ్ఎస్ స్కూల్‌కు దారి లేకుండా రోడ్డుకు అడ్డంగా ఉన్న అక్రమ కట్టడాలు తొలగించండి

### పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు, ప్రజా సంఘాలు డిమాండ్



కూడేరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థులు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నట్లు ఆదివారం పలువురు విద్యార్థులు గ్రామ ప్రజలు వాపోయారు. అసలే చిన్నగా ఉన్న రోడ్డు యందు కొంతమంది రోడ్డుకు అడ్డంగా ఇల్లు నిర్మాణాలు కడుతున్నారని, మండల అధికారులకు సచివాలయ అధికారులకు ఎన్నో సార్లు రోడ్డుకు అడ్డంగా కడుతున్నారని వారిపై చర్య తీసుకోవాలని పంచాయతీ అధికారులకు తెలియజేసిన వారు పట్టించుకున్న పాపాన పోలేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఎప్పుడూ రద్దీగా ఉండే ఆ దారిని ఆడపిల్లలు, మగపిల్లలు వెళ్లాలంటేనే ఇరుకుగా ఉన్నదని, వచ్చే సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కాలేజీకి కూడా మంజూరు చేసినట్లు కొంతమంది విద్యార్థులు తెలియజేస్తున్న, అక్రమ కట్టడాలు మాత్రం అధికారులు వారిపై చర్య తీసుకోలేదని వాపోతున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు మరి గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా అక్రమ కట్టడాలు నిర్మించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోకపోతే విద్యార్థి సంఘాలతో ఉద్యమాలు చేపడతామని కొంతమంది విద్యార్థులు తెలియచేస్తున్నారు. సమస్యను జటలము కాక మునుపే అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఏడు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వైఫల్యాలే?

- ఎన్నికల ముందు హామీలు ఇచ్చి.. ఇప్పుడు కాలయాపన
- జాబ్ క్యాలెండర్ , డీఎస్సీ నోటిఫికేషన్ పై యువతను దగా చేసిన చంద్రబాబు, లోకేష్
- వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏడూ నెలల పాలనలో అన్ని వైఫల్యాలే తప్ప, యువతకు, ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో ఘోరంగా వైఫల్యం చెందిందని వైసిపి యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ విమర్శించారు. ఆదివారం నగరంలోని కనకదాస కళ్యాణమండపంలో నిర్వహించిన వైసీపీ యువజన విభాగం నాయకుల ఆత్మీయ కలయిక సమావేశం అనంతరం సాకే చంద్రశేఖర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు 2014 బి19 ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మూడు లక్షల 97 వేల 128 మంది ఉద్యోగులుంటే వైయస్ జగన్ 2019బి2024 పరిపాలన హయాంలో రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు ఆరు లక్షల 48 వేల ఉద్యోగులున్నారని ఉన్నాయని, దీన్ని బట్టి చూస్తే ఎవరు హయాంలో ఎక్కువ ఉద్యోగాలు భర్తీ చేశారని గమనించాలని సూచించారు. ఈ సమావేశంలో వైసిపి యువజన విభాగం అనంతపురం, గుంతకల్లు, కళ్యాణ దుర్గం అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులు శ్రీనివాస్ దత్త, అబ్దుల్ బషీద్, తలారి చరణ్, రవి, యువజన విభాగం నాయకులు సురేష్, లోక్నాథ్ రెడ్డి, బుల్లె జగదీష్, వినీత్, మణికంఠ రాయల్, కిరణ్, చంద్రశేఖర్, బిల్లె నాగర్జున, మైను, సాకే కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలి

### గ్రామ సచివాలయ సంక్షేమ, విద్యా సహాయకుల సమస్యలను...

### ప్రజా దర్బార్‌లో ఆర్థిక మంత్రి కేశవ్‌ను కలిసిన సంక్షేమ విద్యా సహాయకులు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి సుస్థిరాభివృద్ధి లక్ష్య సాధనలో భాగంగా పేదరిక నిర్మూలన, సంక్షేమ పథకాల అమలు అంశాల్లో గతంలో రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు రావడం లో సచివాలయ సంక్షేమ విద్యా సహాయకులు కీలక పాత్ర పోషించినట్లు, తమ విధుల్లో భాగంగా ఎన్నో అంశాలకు సంబంధించి పని భారం మోయలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను సంక్షేమ విద్యా సహాయకుల ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సాయినాథ్ రెడ్డి, శ్రీపతి, జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్, రవి కుమార్, దుర్గాప్రసాద్ విన్నవించారు. ఆదివారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ లో సంక్షేమ విద్యా సహాయకులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను కలిశారు. సమస్యలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని సంక్షేమ విద్య సహాయకులు ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ సామాజిక భద్రత పింఛన్ల నమోదు నుంచి పంపిణీ వరకు తమ వంతు బాధ్యత తీసుకుంటున్నట్లు



గుర్తు చేశారు. చంద్రన్న బీమా, హౌసింగ్ పథకం, రుణాల నమోదు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ వెరిఫికేషన్, మధ్యాహ్న భోజన పర్యవేక్షణ, రాబోయే సూపర్ సిక్స్ పథకాల పరిశీలన తదితర విధులు నిర్వర్తించడం భారంగా మారినట్లు అసహనం వ్యక్తం చేశారు. వీటితోపాటు ఇతర శాఖలకు సంబంధించి బిఎల్ఓ, ఇసుక రీచ్, ఎన్నికల విధులు, పలు విధాల సర్వేల నిర్వహణ బాధ్యతగా నిర్వర్తిస్తున్నామని, అయితే వీటికి సంబంధించి బకాయిలు చెల్లించడం లేదని వాపోయారు. తమ సేవలను గుర్తించి సంక్షేమ, విద్యా శాఖలో దిగువ శ్రేణి సహాయకుల హోదా కల్పించాలని కోరారు. అదేవిధంగా ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఫేషియల్ అటెండెన్స్ యాప్ లో హాజరు వేసే అవకాశం కల్పించాలన్నారు. సామాజిక పింఛన్ల పంపిణీ ఉదయం 6 నుంచి కాకుండా 8 గంటల నుంచి లబ్ధిదారులకు ఇచ్చే విధంగా వేసునుబాటు కల్పించాలని తెలిపారు. వివిధ సర్వేల పేరుతో ఒత్తిడి భరించలేకపోతున్నామని, ఒత్తిడి భారాన్ని తగ్గించి తమ మానసిక ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. సంక్షేమ విద్యా సహాయకుల వినతిని పరిశీలించిన ఆర్థిక మంత్రి కేశవ్ తమ సమస్యలను ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ విద్య సహాయకుల అసోసియేషన్ సభ్యులు మల్లికార్జున, రేఖ, భారతి వివిధ మండలాల సంక్షేమ విద్యా సహాయకులు పాల్గొన్నారు.







## చైతన్యోత్సాహాన్ని నింపిన వి వైబ్ అహుడ 10 కె రన్

**ముఖ్య అతిథులుగా హాజరై పరుగును ప్రారంభించిన శాప్ చైర్మన్ రవి నాయుడు, ఎమ్మెల్యే దగ్గుపాటి, అహుడ చైర్మన్ టిసి వరుణ్**

**డ్రగ్స్ రహిత సమాజ స్థాపన లక్ష్యంగా ముందుకు కదులుదాం...**

**కలెక్టరేట్ వేదికగా భారీగా పాల్గొన్న అనంత యువత.. సంఘీభావం తెలిపిన రైతన్నలు..**

**సామాజిక సేవలో అహుడాను భాగస్వామ్యం చేస్తాం..**

**జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టిసి వరుణ్ ఉద్ఘాటన**

**కూటమి వచ్చిన ఆరు నెలల్లోనే గంజాయి కట్టడి చేశాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్**

**అనంతను క్రీడా హబ్ గా మారుస్తాం.. శాప్ చైర్మన్ రవి నాయుడు**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపిద్దాం... గ్రీన్ అనంతను నిర్మిద్దాం.. అన్న నినాదంతో కలెక్టరేట్ వేదికగా వి వైబ్ సౌజన్యంతో అహుడ ఆధ్వర్యంలో నిర్వహించిన 10 కే రన్ చైతన్యోత్సాహాన్ని నింపింది. ఆదివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వద్ద ఈ పరుగును శాప్ చైర్మన్ రవి నాయుడు, ఎమ్మెల్యే దగ్గుపాటి, అహుడ చైర్మన్ టిసి వరుణ్ ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రగ్స్ రహిత సమాజ స్థాపన లక్ష్యంగా ముందుకు కదులుదామని పిలుపునిచ్చారు. భారీగా పాల్గొన్న అనంత యువతకు పలువురు రైతులు తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ అహుడా చైర్మన్ టీసీ వరుణ్ మాట్లాడుతూ... సామాజిక కార్యక్రమాలలో అహుడ భాగస్వామ్యం ఎల్లప్పటికీ ఉంటుందని చెప్పారు. శాప్ చైర్మన్ రవి నాయుడు అనంత వేదికగా ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. అనంత క్రీడాభివృద్ధికి మరింత సహకారం అందించాలని వరుణ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువత భవిత పై ప్రత్యేక దృష్టి సాధించారన్నారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈగల్ టీం ఏర్పాటు చేశారని, ఇందులో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వంతోనే సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమవుతుందని వరుణ్ పునరుద్ఘాటించారు. 10కె విజయవంతం చేసిన అథ్లెట్స్ కు, అనంత యువతకు ధన్యవాదాలు తెలిపారు.

### కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే గంజాయిని అరికట్టాం..

**ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్..**

కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే గంజాయిని పూర్తిగా అరికట్టామని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు.

### అనంతను క్రీడా హబ్ గా మారుస్తాం...

**శాప్ చైర్మన్ రవి నాయుడు..**

అనంత జిల్లాను క్రీడా హబ్ గా మారుస్తామని శాప్ చైర్మన్ రవి నాయుడు అన్నారు. అనంత జిల్లా క్రీడాభివృద్ధికి శాప్ సంపూర్ణ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.

## 5న వైసిపి ఫీజు పోరు... పోస్టర్లు విడుదల

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం ఈ నెల 5న తలపెట్టిన 'ఫీజు పోరు' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ల ను జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, నియోజకవర్గ ఇంచార్జ్ దీపికమ్మ లు హిందూపురం స్థానిక పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని, 5న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లకు డిమాండ్ పత్రాలు విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి అందజేయనున్నారు. ఇప్పటి



వరకు రూ. 3,900కోట్ల ఫీజులు, స్కాలర్షిప్స్ బకాయి ఫీజులు చెల్లించక పోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు విద్యార్థులను నానా ఇక్కట్లకు గురి చేస్తున్న విద్యా సంస్థలు విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని, దీన్ని వైయస్సార్ సీపీ ఏ మాత్రం సహించబోదని, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ పోరాడుతుందని ఉషమ్మ, దీపికమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి విద్యార్థి విభాగం అధ్యక్షులు, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## టీడీపీ మండల కన్వీనర్ పుట్టినరోజు వేడుకలు



పరిగి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ పరిగి మండలం కన్వీనర్ ఎస్ ఎన్ గోవింద్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం బసవనపల్లి నివాసం వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకల్లో మండల వ్యాప్తంగా ఉన్న నాయకులు మండల అధికారులు సచివాలయ అధికారులు కార్యకర్తలు బొకేలు అందజేసి భారీగా కేక్ కట్ చేశారు కన్వీనర్ కూ మంత్రి సవితమ్మ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల నాయకుల ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు తరలివెళ్లి పుష్పగుచ్చాలు అందజేసి సన్మానించారు. మండల అభివృద్ధికి కోసం కార్యకర్తలకు ప్రతిక్షణం అండగా ఉంటున్న ఎస్ ఎన్ గోవింద్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పుట్టినరోజు వేడుకలకు హాజరైన నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు భోజనాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మారుతి ప్రసాద్ ప్రవీణ్ రెడ్డి తిలక్ మహేశ్వర్ రెడ్డి బాలాజీ సూర్యనారాయణ కాపు సెట్ల సంజీవరాయాప్ప తిరుమలేష్ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గన్నారు.

## నామకరణ కార్యక్రమానికి హాజరైన వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప



గుడిబండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మోపురుగుం డు గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకుడు కరినింగప్ప కూతురు నామకరణ కార్యక్రమాన్ని మోపురు గుండ్లు గ్రామం లో ఆదివారం నిర్వహించారు. కరినింగప్ప ఆహ్వానం మేరకు నామకరణ శుభ కార్యక్రమానికి వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప హాజరయ్యారు. తమ ఆహ్వానం మన్నించి కార్యక్రమానికి విచ్చేసిన ఈరలక్కప్పకు వారు శాలువా కప్పి సన్మానించారు.అనంతరం ఆయన కరిణింగప్ప కుటుంబ సభ్యులను ఆశీర్వధించి, శుభాకంక్షాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో మందలపల్లి సర్పంచ్ అశ్వత్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంచమాంబ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన



అమరాపురం,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఊదుగురు గ్రామంలో ప్రసిద్ధి చెందిన కెంచ మాంబ దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు.అనంతరం ఆయన ఆలయ అర్చకులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలను ఆయనకు అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, శివ రుద్రప్ప, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, మంజునాథ్, ప్రసాద్, దాదు, రవికుమార్ నాగరాజు, నవీన్, రఘు, నాగరాజు, నాయకులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడి జన్మదిన వేడుకలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిటి ఆంజనే యులు జన్మదిన వేడుకలను ఆదివారం కదిరి పట్టణంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. 30 ఏళ్లుగా బిజెపిలో సేవలందిస్తూ పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎనలేనిదిగా ఉందంటూ కొనియా డారు. అనంతరం ఆయన కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుదర్శన్ , రోద్దం ఉత్తమ రెడ్డి.వెంకటేష్, డిఎల్ ఆంజనేయులు, హస్నాపురం చంటి, మైనుద్దీన్, కేసీ వెంకటనారాయణ, వేమన్నారాయణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నేడే హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక



హిందూపురం మేజర్ న్యూస్:- నేడు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరుగుతున్న సందర్భంగా ముందస్తుగా ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పట్టణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా దేవనహళ్లి ఎయిర్పోర్ట్ నుండి తమ కాన్వాయ్ హిందూపురంలోని తన స్వగృహానికి చేరుకున్నా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు నాయకులు కార్యకర్తలు పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు.మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై ఇప్పటికే నాయకులు కౌన్సిలర్ల తో చర్చించారు. మొత్తం 38 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో టిడిపికి 20 మంది కౌన్సిలర్ మద్దతు ఇస్తున్నారు వీరితో తోపాటు ఎమ్మెల్యే, ఎంపీ ఓటు వేస్తే ఆ బలం 22 కి చేరుకుంటే సునాయాసంగా టిడిపికి మున్సిపల్ చైర్మన్ సీటు కైవసం చేసుకుంటారు. అయితే పార్టీ ఫిరాయించి టిడిపికి మద్దతు పలికే వైసిపి కౌన్సిలర్లకు విప్ జారీ చేసే అవకాశం ఉంది. ఏదేమైనప్పటికీ చైర్మన్ ఎన్నిక ఉత్కంఠం గా నెలకొనే అవకాశం ఉంది.

# పదవ తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించండి

### - జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి సూచన




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పరీక్షల సమయం దగ్గర పడుతుందని.. సమయం వృధా చేయకుండా చదువుకొని పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి సూచించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ లోని హాస్టల్స్ లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ- శిక్షణ తరగతుల్లో భాగంగా ఆదివారం తాడిపత్రి డివిజన్ కు సంబంధించి తాడిపత్రి శివారులోని ఇంజనీరింగ్ కళాశాలలో ప్రేరణ- శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కుష్బూ కొఠారి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మార్చి 17వ తేదీ నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, అందువలన పరీక్షలకు సమయాన్ని వృధా చేయకుండా బాగా చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని, ఏలాంటి పరిస్థితులు ఎదురైన చదువును మానుకోకూడదన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రతిరోజు పేపర్లు, పుస్తకాలు చదవడం వలన జనరల్ నాలెడ్జ్ పెరుగుతుందన్నారు. పదో తరగతి తర్వాత చదివే చదువులు మీ జీవితానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులను బాగా చదివించడం మా బాధ్యత అన్నారు. ఏదైనా అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. పదో తరగతి ఫలితాలు పైన బీసీ సంక్షేమ శాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రెటరీ, డైరెక్టర్, జిల్లా కలెక్టర్ సమీక్ష చేస్తున్నారన్నారు. విద్యార్థులు ఏప్పుడు డ్రాప్ అవుట్ కాకూడదన్నారు. విద్యార్థుల అంతా వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. పరీక్షలు బాగా రాసి హాస్టల్స్ నుండి మంచి ఫలితాలతో బయటకు వెళ్లాలన్నారు. అనంతరం క్రియేటర్ కృష్ణ విద్యార్థులకు పరీక్షలపై ఉండే భయాన్ని పోగొట్టేలా వారిలో చైతన్య పరుస్తూ ప్రేరణ కలిగించారు. అలాగే గణితము, సైన్స్, ఇంగ్లీషు సబ్జెక్టులపై ఉపాధ్యాయులు శిక్షణ ఇచ్చారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ డీడీ విద్యార్థులకు ప్యాడ్ ( అట్టలు), పెన్నులను ఓ దినపత్రిక పాత్రికేయుడు సొంత ఖర్చులతో 220 మంది విద్యార్థులకు రూ 10 వేలు విలువచేసే కంబాక్స్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రంగమ్మ , తాడిపత్రి ఎంఈఓ నాగరాజు, బిసి హాస్టల్స్ వార్డెన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్, డివిజన్ పరిధిలోని వార్డెన్లు, సిబ్బంది, పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి - కమిషనర్



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రధాన రహదారులను ఆయన పరిశీలించి చెత్తాచెదారాలు వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మున్సిపల్ కార్యాలయానికి సమీపంలో ఉన్న ప్రతి శనివారం నిర్వహించే సంత మార్కెట్ ను పక్కనే ఉన్న స్మశాన వాటికను ఆయన సందర్శించి అక్కడ ఉన్న చెత్తాచెదారాన్ని, వ్యక్తాలను మున్సిపల్ కార్మికులతో శుభ్రం చేయించారు. దేశ విదేశాల నుంచి భక్తులు పర్యాటకులు, పుట్టపర్తికి సత్యసాయిబాబా దర్శనార్థం వస్తుంటారని పట్టణాన్ని సర్వంగా సుందరంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అందుకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని తెలిపారు. అలాగే చెత్తాచెదారం వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పాల వేయరాదని మున్సిపాలిటీ వారు ఇచ్చిన చెత్తబుట్టలోనే వ్యర్థాలను వెయ్యాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## నార్పలలో బిజెపి కార్యాలయం ప్రారంభించిన బిజెపి జిల్లా అధ్యక్షులు

### - అసెంబ్లీ స్థాయి సమావేశంలో పలువురు బిజెపిలో చేరిక



**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండల కేంద్రంలోని దుగుమరి రోడ్డులో బిజెపి కార్యాలయం బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ చేతులమీదుగా ప్రారంభించినట్లు నార్పల మండల బిజేపి అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.బిజెపి కార్యాలయం ఘనంగా ప్రారంభించామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి సీనియర్ నాయకులు సందిరెడ్డి శ్రీనివాసులు, బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి,టిడిపి నాయకులు ఆకుల బాబు, జనసేన నాయకులు రామకృష్ణ, భాస్కర్ హాజరయ్యారు. అనంతరం బిజేపి నూతన కార్యాలయం దగ్గర నుంచి తిక్కస్వామి దేవాలయం వరకు బిజేపి నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో నార్పల ప్రధాన రహదారిలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. తదనంతరం తిక్కస్వామి దేవాలయం దగ్గర బిజెపి అసెంబ్లీ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు సంధిరెడ్డి శ్రీనివాసీలు,జిల్లా అధ్యక్షులు కొనుకొండ రాజేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా సంస్థా గత విషయాలలో దినదినాభివృద్ధి చెందుతున్నదని తెలియజేశారు.ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో అనేక సంక్షేమ పథకాలు తీసుకరావడంతో పాటు విప్లవాత్మక మార్పులు తెచ్చారని తెలియజేశారు. బిజెపికి ఆకర్షితులై పలువురు యువకులు బిజెపి నేతల ఆధ్వర్యంలో బిజెపి లో చేరడం జరిగింది.వారికి బిజెపి మండల అధ్యక్షులు, జిల్లా అధ్యక్షుడు, బిజెపి నేతలు సాగర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు దామోదర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే శివ శంకర్,రజక డైరెక్టర్ రామాంజనేయులు,కో కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, బిజేవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయినాథ్, గంగ రాజేష్, మిట్ట రాజా, గంగాధర, కాశీ విశ్వనాథ్, అయ్యప్ప, బికేయస్ మండల అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, శింగనమల మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి, పుట్లూరు మండల అధ్యక్షులు సుబ్బారాయుడు,కుందు శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అశ్వర్థ నారాయణుడి దర్శనానికి బారులు తీరిన భక్తులు

**- నారాయణ నామస్మరణతో మారుమోగిన అశ్వర్థం**





**తాడిపత్రి మేజర్ న్యూస్:** పెద్దపప్పూరు మండలం చిన్న పప్పూరులోని శ్రీ అశ్వర్థ క్షేత్రంలో మాఘ మాసం బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి ఆదివారం సందర్భంగా అశ్వర్థ నారాయణుడి దర్శనానికి భక్తులు బారులు తీరారు . అశ్వర్థ క్షేత్రం తాడిపత్రి పట్టణానికి 16 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ క్షేత్రం పడమటి దిక్కున పెన్నా నది దక్షిణ ఉత్తర దిశలో ప్రవహిస్తుంది. ఈ క్షేత్రంలో శ్రీ అశ్వర్థ నారాయణ స్వామి, శ్రీ చక్ర భీమలింగేశ్వర స్వామి వార్లు ఎదురుగా ఉండడం విశేషం. ప్రతి ఏడాది మాఘ మాసం సందర్భంగా ప్రతి ఆదివారం నాలుగు వారాల పాటు. బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి పెన్నానదిలో పుణ్యస్నానాలు ఆచరించి, పొంగు పాలు పెట్టి స్వామివారికి నైవేద్యం సమర్పించి,బియ్యం, బేడలు అందించి తమ మొక్కులు తీర్చుకుంటారు. స్వామివారిని దర్శించుకుంటే సంతానం లేని వారికి సొంత నిగం కలుగుతుందని ప్రచారం. తమ కష్టాలు తొలగిపోతాయని నమ్మకం భక్తుల నమ్మకం. మూడవ ఆదివారం నాడు ఎక్కువ సంఖ్యలో భక్తులు వస్తారు. భక్తులకు అసౌకర్యం లేకుండా దేవస్థానం ఈ. ఓ. సుబ్రమణ్యం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేసి బారి కేడ్లు కట్టించారు. స్థానిక ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ల సహాయ, సహకారల తో భక్తులు స్వామి వారిని దర్శించుకోనేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేపట్టినట్లు ఆలయ ఈ. ఓ తెలిపారు.

# గోరంట్ల నుండి హైదరాబాదుకు ఆర్టీసి బస్సు ప్రారంభం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల నుండి హైదరాబాదుకు నూతన ఆర్టీసి బస్సును ప్రారంభించడం జరిగింది. ఇటీవల రాష్ట్ర చేనేత బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత చేతుల మీదుగా పెనుకొండలో నూతన ఆర్టీసి బస్సులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు విద్యార్తిని, విద్యార్థుల తల్లిదండ్రులు అలాగే వ్యాపారస్తులు హైదరాబాదుకు బస్సును ఏర్పాటు చేయాలని వారు కోరగా ఆమె ఆదేశానుసారం గోరంట్ల నుండి హైదారబాదుకు నూతన బస్సు సర్వీసును ప్రారంభించడం జరిగింది. ప్రతి రోజు రాత్రి 7.30కు గోరంట్ల నుంచి బయలు దేరి ఉదయం 6.30కు హైదరాబాదుకు చేరుతుందని, అలాగే హైదారబాదు నుండి రాత్రి 8.15కు బయలు దేరి మరుసటి రోజు ఉదయం 8.15కు గోరంట్లకు చేరుతుందని డిపిటిఓ మధుసూదన్, పెనుకొండ డిపో మేనేజర్ రామచంద్రయ్యలు తెలిపారు. రూ. 830లు టికెట్టు ధర నిర్ణయించడం జరిగిందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినయోగం చేసుకోవాలని తెలిపారు. హైదారబాదుకు ఈ బస్సు గోరంట్ల, పెనుకొండ, అనంతపురం, గుత్తి, కర్నూలు మీదుగా హైదరాబాదుకు చేరుకుంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కండెక్టర్ జయచంద్రారెడ్డితో పాటు సిబ్బంది పాల్గోన్నారు.

# పురం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు వైసిపి సిద్ధం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో కౌన్సిలర్లు ముఖ్య నాయకులతో మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జరగనున్న పురం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక పోటీకి వైసిపి సిద్ధం అని తెలిపారు. హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాన్ని హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపిక అధ్యక్షతన హిందూపురం కౌన్సిలర్లు, ముఖ్య నాయకులతో సమావేశమై చర్చించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో హిందూపురంలో మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీ ఫారం మీద గెలిచి, పార్టీ ఫిరాయించిన వారు తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గూటికి చేరి విధేయులుగా కొనసాగుతారో లేదా ద్రోహులుగానే మిగిలిపోతారో తేల్చుకోవల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

# బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

**హిందూపురం మేజర్ న్యూస్:–** స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక సోమవారం జరుగుతున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను ఆదివారం సాయంత్రం జిల్లా ఎస్పీ వి.రత్న పరిశీలించారు. ఈ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లపై సాయంత్రం మున్సిపల్ కార్యాలయం లోపల పరిసర ప్రాంతాలను డి.ఎస్.పి మహేష్ తో కలిసి ఆ ప్రాంతాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎంపిక సమయంలో కార్యాలయంలోకి కౌన్సిలర్లను మాత్రమే అనుమతించాలని ప్రతి ఒక్కరిని డి ఎఫ్ ఎండి ద్వారా చెకింగ్ చేసి పంపాలన్నారు. డ్రోన్లు సిసి కెమెరాల ద్వారా నిరంతరం నిఘా పెట్టాలన్నారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంతంలో కొత్త వ్యక్తులు ఎవరు ఉండకుండా చూడాలని గుంపులుగా ఏర్పడకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనాల్లో వచ్చేవారు వారికి కేటాయించిన ప్రాంతాలలో వాహనాలు ఏర్పాటు చేసుకునే విధంగా చూసుకోవాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అధికారులు అనుమతి పాసులు జారీ చేసిన వారి మాత్రమే లోపలికి పంపాలన్నారు. ఎంపిక సమయంలో ఎలాంటి సమస్యలు జరగకుండా ప్రశాంతంగా జరిగే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎస్పీ పోలీసులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట డిఎస్పి కె.వి మహేష్, సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, కరీం సిబ్బంది ఉన్నారు.



# గంటాపురంలో పైపులైను మరమ్మతులు

**-సూర్య కథనానికి స్పందన**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని గంటాపురం నాంచారమ్మ దేవాలయం వద్ద రక్షిత మంచి నీటి పైపులైను పగిలి గత నాలుగు సంవత్సరాల నుండి తాగునీరు వృధాగా వెళుతుడంతో సూర్య దినపత్రికలో తాగునీరు నిరంతరం వృధా అనే కథనం రావడంతో స్పందించిన పంచాయతీ అధికారులు పైపులైను మరమ్మత్తులు చేసి వృధాగా వెళుతున్న తాగునీటిని అరికట్టడంతో స్థానికులు అర్థం చేస్తున్నారు.

# రైలు కింద పడి వ్యక్తి మృతి



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** మండలం కోడేకండ్ల గ్రామానికి చెందిన నాగోతి కిష్టప్ప(64) రైలు కిందపడి మృతి చెందాడు. ఈయన ఉదయం నుంచి ఇంటి దగ్గర కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు వెతుకుతున్నారు అయితే చిన్నేకుంటపల్లి సమీపంలో రైలు పట్టాలపై వ్యక్తి మృతదేహం కనిపించడంతో స్థానికులు కనుగొని వెంటనే ధర్మవరం రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి పరిశీలించి మృతిని వివరాలని అడిగి తెలుసుకున్నారు. మృతునికి భార్యతో పాటు కుమారుడు ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# ఇళ్ల మధ్య ఉన్న చెత్త కుప్పను తొలగించండి



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మసీదు వీధిలో ఇళ్ల మధ్య ఉన్న చెత్తకుప్పని తొలగించాలని ఆ వీధి ప్రజలు వాపోతున్నారు. చెత్తాచెదారం పేరుకుపోయి కంపు కొడుతున్న పంచాయతీ అధికారులు అటువైపు రావడంలేదని అక్కడ ఉన్న వాళ్ళు చెబుతున్నారు. విష కీటకాలు దోమలతో ఇబ్బందులకు గురి అవుతున్న పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. చెత్తకుప్ప పేరుకుపోయి రోడ్డుపైకి చేరడంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి ప్రధాన కారణం అక్కడ చెత్త కుండీలు లేకపోవడమే అంతేకాకుండా ఆ వీధిలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. అక్కడ పలు దేవాలయాలు కూడా ఉన్నాయి దేవాలయాలకు వెళ్లే ప్రజలు మురుగు తొక్కుకునే వెళ్లే దుస్థితి కనిపిస్తుంది. అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# వైసిపి నాయకుడికి పరామర్శ

**-మాజీ మంత్రి మాలగుండ్ల శంకర నారాయణ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మల్లాపల్లి గ్రామానికి చెందిన మాజీ డిలర్ వైసిపి నాయకుడు మల్లికార్జున ఆరోగ్యరీత్యా చికిత్స చేయించుకుని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మాలగుండ్ల శంకం నారాయణ మల్లాపల్లి పంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెనుకొండ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి వారి స్వగృహానికి చేరుకుని మాజీ డీలర్ మల్లికార్జునను పరామర్శించారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఉద్యాన శాఖ అధికారులు



**రామగిరి మేజర్ న్యూస్ :** మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను ఆదివారం ఉద్యాన శాఖ అధికారులు కలిశారు. ఈనెల 5వ తేదీన అనంతపురం నగరంలో ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే ఉద్యాన శాఖ సమావేశానికి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను ఆహ్వానించడం జరిగింది అని ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ పిడి రఘునాథరెడ్డి, ఏపీడి ఫిరోజ్ ఖాన్ ,జిల్లా హార్టికల్చర్ అధికారి నరసింహారావు , హార్టికల్చర్ అధికారి రత్న కుమార్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను ఆహ్వానించారు.

## నేడు పరిగిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక




పరిగి మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని పరిగి మండలం తాసిల్దార్ హసీనా సుల్తానా ఆకాంక్షించారు. సోమవారం 3 కార్యాలయంలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00గంటల వరకు జరిగే కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో తాసిల్దార్ ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. తెలుసుకున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఈ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తాసిల్దార్ విజ్ఞప్తి చేశారు. అర్జీదారులకు కార్యాలయంలో ప్రతి సోమవారం అర్జీలు దాఖలు చేసి ఆన్లైన్ రసీదు పొందాలి అని తెలియజేశారు.

## తెదేపాలో చేరిన నాయకులు



అమరాపురం,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హేమావతి గ్రామ పంచాయతీ గునేహళ్లి గ్రామానికి చెందిన పలు పార్టీకి చెందిన నాయకులు పార్టీలను వీడి తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో చేరారు. మండల కేంద్రంలోని తెదేపా కార్యాలయం వద్ద ఆదివారం నాయకులకు గుండుమల తిప్పేస్వామి పసుపు కండువా కప్పి పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించారు. .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ గణేష్, మాజీ సర్పంచ్ హనుమంతరాయప్ప , మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, శివ రుద్రప్ప, మడకశిర ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్ మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, మంజునాథ్, ప్రసాద్, దాదు, రవికుమార్ నాగరాజు, నవీన్, రఘు, నాగరాజు, తిప్పేస్వామి, హనుమంతరాయ, కిష్టప్ప, ఈరప్ప, మారేగౌడ్, కృష్ణమూర్తి, చన్నప్ప, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## 7న చలో హైదరాబాద్‌కు తప్పెట్లతో తరలిరండి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్లో నిర్వహించనున్న "లక్షల డప్పులు – వేల గొంతులు" కార్యక్రమానికి మాదిగలు తప్పెట్లతో తరలివచ్చి యజ వంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీ ఆర్ దాస్ పిలుపునిచ్చారు. ఆదివారం అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీలోని సదాశివన్ కాలనీ, ఎన్ఆర్ఐ కాలనీ తదితర ప్రాంతాల్లో చలో హైదరాబాద్ కు తరలిరావాలని తప్పెట్లు కొట్టి ప్రచారం నిర్వహించారు. దాస్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం పై ఒత్తిడి తేవడం కోసం హైదరాబాదులో చేపట్టనున్న లక్ష డప్పులు – వేల గొంతులు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా 7 న చలో హైదరాబాద్ కు తరలి రావడానికి మాదిగలు తప్పెట్లతో 6 వ తేదీ రాత్రి ఎనిమిది గంటలకు కురుగుంట గ్రామంలోని కుంటేమ్మ గుడి వద్దకు చేరుకోవాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ కాలనీ నరసింహులు , విష్ణు , నారాయణ , పోతులయ్య , ఎర్రి స్వామి , నాగేంద్ర, సదా శివ నగర్ ఆటో నరసింహులు , రాయుడు , మున్నా , రామంజి , రాచనపల్లి సుబ్రమణ్యం, నాగేంద్ర, మధు , కిషోర్ , ప్రణీత్ పాల్గొన్నారు.

## జనసేన నాయకుల ఆత్మీయ సమావేశం

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎన్జీవో హోం నందు ఆదివారం జనసేన పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని నాయకులు ఏర్పాటు చేశారు. సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ్ భైరవ ప్రసాద్, సీనియర్ నాయకులు, న్యూమన్ విద్యాసంస్థల చైర్మన్ మంచి శివశంకర్ హాజరై వారు మాట్లాడుతూ పట్టణ పరిధిలోని 36 వార్డులలో నాయ కులు పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారా నికి కృషి చేయాలని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నాయకులకు చించారు. అదేవి ధంగా ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పార్టీని బలోపేతం చేయాల్సి న బాధ్యత మనపై ఉందని వివరించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి చలపతి, పట్టణ ఉపాధ్యక్షులు కుటాల లక్ష్మన్న, అంజిబాబు ప్రతాప్ మహేష్ రాజేంద్ర ప్రసాద్, రెడ్డమ్మ మంగమ్మ, గంగరాజు తో పాటు పాల్గొన్నారు.



# ఘనంగా వసంత పంచమి వేడుకలు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం శ్రీ సత్య సాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు నిర్వహించడం జరిగిందని. జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు తెలియజేశారు సమావేశంలో సురేష్ బాబు మాట్లాడుతూ విద్యా దాయిని అయిన సరస్వతి పుట్టిన రోజును వసంత పంచమిగా జరుపుకుంటామని ఆదివారం నుంచి వసంత రుతువు ప్రారంభమవుతుందన్నారు. కదిరి డివిజనల్ కన్వీనర్ శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఫిబ్రవరి 2 1982 సంవత్సరంలో ప్రారంభించారు. సంస్థాపన దినోత్సవం ను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంస్థ ఆపస్ అన్నారు . జిల్లా మీడియా మహిళా ప్రముఖ్ ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో సరస్వతి పుత్రులమని ఈరోజు సరస్వతి పూజ



చేసుకోవడం మన కర్తవ్యం అన్నారు. అనంతరం సరస్వతి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించి హాజరైన మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరి ప్రసాద్ శ్రీనివాసులు, అంజి నాయక్, రాజేంద్ర, ఆపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రప్రసాద్ , శ్రీకాంత్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో మైనారిటీలకు మొండిచేయి

**– ముస్లిం సరక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖలందర్**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 –26 బడ్జెట్లో మైనారిటీలకు మొండిచేయి చూపించిందని ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖలందర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బడ్జెట్లో మైనారిటీలకు కేవలం రూ.3350 కోట్లు మాత్రమే ప్రకటించించిందని , ఇది గత బడ్జెట్ తో పోలిస్తే కేవలం రూ.168 కోట్లు మాత్రమే పెరిగిందన్నారు. పూర్తి బడ్జెట్లో మైనారిటీలకు కేటాయించింది కేవలం 0.066 శాతం మాత్రమే అన్నారు. మైనారిటీల విద్యాభివృద్ధి కోసం కేటాయించిన నిధులు కూడా నిరాశాజనకంగా ఉన్నాయని, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్పుల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మదర్సా లు , మైనార్టీ ల విద్యా పథకాల కేటాయింపు లో కోత విధించడం బాధాకరమన్నారు. మొత్తంగా ఈ బడ్జెట్ లో మైనారిటీల సంక్షేమ నిధుల కేటాయింపు విషయంలో అన్యాయం జరిగిందన్నారు.

## కుక్కల దాడిలో ఇద్దరు చిన్నారులకు గాయాలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలంలోని మల్లాపురం గ్రామంలో ఆదివారం వీధి కుక్కలు స్వైరవిహారం చేశాయి. బీసీ కాలనీలో ఇంటి బయట ఆడుకుంటున్న లత , స్నేహ అనే చిన్నారుల పై దాడి చేశాయి. దాడిలో గాయపడిన చిన్నారులను రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటన పై చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందారు. గ్రామంలో సుమారు 800 లకు పైగా కుక్కలు ఉన్నాయని , వాటిని నియంత్రించడం ద్వారా చిన్నారులను కాపాడాలని కోరుతున్నారు.

## ప్రజా సమస్యలను ఇక్కడే పరిష్కరించుకోండి

లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షిలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని ఈ వేదికలో మీ సమస్యలను ఇక్కడే పరిష్కరించుకోవచ్చని తహసిల్దార్ సౌజన్య లక్ష్మి తెలిపారు. పుట్టపర్తి జిల్లా కలెక్టర్, పెనుగొండ ఆర్డీఓ కార్యాలయంకు వెళ్లకుండా ఇక్కడే పరిష్కరించుకోవాలని తహశీల్దార్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వైసీపీ ఫీజుపోరు ధర్నా చేయడం హాస్యాస్పదం

కదిరి రూరల్, మేజర్న్యూస్ :వైసీపీ పార్టీ ఈ నెల 5 ఫీజుపోరు ధర్నా చేయడం హాస్యాస్పదమని సత్యసాయి జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి సల్మాన్‌ఖాన్ అన్నారు. వైసీపీ పాలనలో విద్యార్థులు విద్యా దీవెన, వసతి దీవెన అంటూ ఫీజులను విడుదలచేయకుండా మొండి చేయి చూపిందని ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెండింగ్‌లో రూ. 788 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే వివిధ కళాశాలలో నిలిచిపోయిన 10లక్షల మందికి సర్టిఫికెట్లు విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకొన్నట్లు తెలిపారు. వైసీపీకి బుద్ధి తెచ్చుకొని ధర్నాను విరమించుకోవాలని సూచించారు.

## విద్యుత్ తీగల నుండి పొంచివున్న ప్రమాదం



గాండ్లపెంట,మేజర్న్యూస్ : మండలంలోని గొడ్డువెలగల పంచాయతీ గుండేవాండ్లపల్లి ఎస్సీ కాలనీలో విద్యుత్ తీగలతో ప్రమాదం పొంచివుంది. కాలనీలో విద్యుత్ వైర్లకు చెట్లు ఏపుగా పెరిగాయి. చెట్లలో విద్యుత్ తీగలు ఉన్నా కూడా సంబందిత లైన్‌మెన్ వైర్లకు అడ్డువచ్చిన చెట్లను కొట్టివేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీ వాసులు వాపోయారు. చెట్ల మరింతగా పెరిగితే తమకు ఇబ్బందులు తప్పవని, వీటి వల్ల తమకు ప్రమాదం పొంచివుందని ఆ కాలనీ వాసులు వాపోయారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ లైన్‌కు ఏపుగా పెరిగిన చెట్లను తొలగింప చేయాలని కోరారు.

## విలేకరుల ముసుగులో దందా.!

# ఉద్యోగస్తులే వీరి టార్గెట్!!

పరిగి మేజర్ న్యూస్: జర్నలిస్టు అనే గుర్తింపు సామాజికపరమైన హోదానిస్తుంది. పరిగి మండలంలో కొంతమంది పాత్రికేయులు హోదా అని అడ్డుపెట్టుకొని రకరకాల వ్యక్తులతో పరిచయం పెంచుకొని ప్రభుత్వ అధికారులను హాస్పిటల్లో సచివాలయాలు ప్రభుత్వ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులకు నిజాయితీగా ప్రజలకు సేవలు అందించే వారికి బ్లాక్ మెయిల్ చేయటం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది జర్నలిజం అడ్డుపెట్టుకొని నిజాయితీగా ప్రజల కోసం పనిచేసే అధికారులకు ముప్పు తిప్పలు గురిచేసి సమాజంలో వారికి గౌరవ మర్యాదలు లేకుండా చేస్తున్నారు ఇంకా కొంతమంది సమాచారం అందగానే విమర్శలు ఆరోపణలు ఆపాదించిన వ్యక్తిని నేరుగా కలుసుకొని వివరణ కోసం కాదు అవతలి వ్యక్తితో బేరసారాలకు దిగుతున్నారు. మా పేపరుకు అంతా జనాదరణ ఉంది ఇంత పేరు ఉంది. అందులో వార్త వస్తే నీ ఉద్యోగం పోతుంది. కాబట్టి మేము అడిగినంత సొమ్మిస్తే వార్త రాకుండా చూస్తాం. వార్త పంపించిన పెద్ద వాళ్లతో మాట్లాడాలి అంటు మానసికంగా వేధించడం 50వేల నుంచి లక్ష రూపాయలు జీతం తీసుకుననే వారే వీరి టార్గెట్ .వీరి వల్ల నిజమైన ఉద్యోగులు అన్యాయానికి గురవుతున్నారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులకు సమాజం నుంచి దోచుకొనే వారికి కొమ్ముకాస్తున్నారు. అదేవిధంగా కొంతమందికి కొంత పరిజ్ఞానం ఉన్నందున అటు సూర్యుడు ఇటు ఎందుకు ఉదయిస్తాడో తెలియదు ఇటు చంద్రుడు ఎందుకు ఈ వైపు హస్తమిస్తాడో తెలియక పోయిన ఈ ప్రపంచాన్ని మార్చేస్తామని కొంతమంది మిడిమిడి జ్ఞానం కలిగిన మేధావులు జర్నలిజం అనే ముసుగులోకి దూరి తమ అవినీతి అక్రమాలకు అండగా ఉంటుందని ఓ సంస్థలో చేరడం అక్రమంగా మట్టి తరలించే యజమానులతో కళ్ళు దుకాణదారులతో క్రిమినల్స్ తో పొత్తు పెట్టుకోవడం నెల మామూల్లకు అలవాటుపడిన కొంతమంది విలేకరులు. మండలంలో అలాంటి వారు ఎవరు సాయంత్రం అయితే ట్రాక్టర్లను ఆపి వసూలు చేస్తున్న వారు ఎంతమంది పూర్తి సమాచారం రెండో అధ్యయనం అది వేరే కథనంలో...

# రూరల్ మండలంలో అనధికార లేఔట్లు అనేకం

- ల్యాండ్ కన్వర్షన్, పంచాయితీ అనుమతులు రాకుండానే ప్లాట్ల విక్రయాలు
- లేఔట్లపై రెవిన్యూ, గ్రామ పంచాయితీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా ?
- అనుమతులు లేని ప్లాట్లు కొంటే నష్టపోయేది కష్టమర్లే ?
- సూర్యదినపత్రికలో త్వరలో అనుమతులు లేని, అనధికార లేఔట్లపై మరిన్ని కథనాలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం చుట్టు గ్రామీణ ప్రాంతాల్లో అనధికార, అనుమతులు లేని లే ఔట్లు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు మాకు మాపార్టీ ముఖ్య నాయకుల అండ ఉందనే ధైర్యంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులతో బేరాలు కుదుర్చుకుని తక్కువ ధరలకు రైతులతో వ్యవసాయ భూములను కొనుగోలు చేయడం, ఆ భూమిని చదును చేయడం, ల్యాండ్ కన్వర్షన్, పంచాయితీ అనుమతులు లేకుండానే పాట్లు వేయడం విక్రయాలు జరపడం సొమ్ము చేసుకోవడం గత కొన్ని సంవత్సరాలుగా ఇదొక అనవాయితీగా వస్తోంది. రూరల్ మండలంలోని గ్రామాల్లో రెండు ప్రధాన రాజకీయ పార్టీల నాయ కులది ఇదే పరిస్థితి .ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనూ అదే పరిస్థితి కొనసాగుతుంది. నియోజకవర్గం ముఖ్య ప్రజాప్రతి నిధులు కూడా నిబంధనల ప్రకారం లౌఔట్లు వేసుకుని వ్యాపారాలు చేసుకోవాలని.. ప్రభుత్వానికి, మాకు చెడ్డపేరు తెచ్చేలా చేయవద్దని పార్టీ సమావే శాల్లో గ్రామ స్థాయి టిడిపి నాయకులకు చెప్పినట్లు సమాచారం. అయితే కొందరు టిడిపి నాయకులు దీన్నే అదునుగా తీసుకుని ఇక మాకు ముఖ్య నాయకుల అండ ఉందిలే అనుకుని .. నిబంధనలు, అనుమతులు పాటించకుండా వెంచర్లు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో మునిగిపోతున్నారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో రాచానుపల్లి, అక్కంపల్లి, కురుగుంట, కొడిమి, కామారుపల్లి, చిన్నంపల్లి గ్రామ పంచాయితీల్లో అనుమతులు లేకుండా వ్యవసాయ భూముల్లో వేస్తున్న పలు లౌఔట్లు ఇటీవలె వెలుగులోకి వచ్చాయి. వెలుగులోకి రాని ఇంకా అనేక అనధికార, అనుమతులు లేని లే ఔట్లు ఉన్నట్లు సమాచారం.

ఇలా అనుమతులు లేని లేఔట్లల్లో వేసిన ప్లాట్లను లక్షలాది రూపాయిలు వెచ్చించి కొనుగోలు చేస్తే నష్టపోయేది కష్టమర్లే. అందుకే కష్టమర్లు కూడా అప్రమత్తంగా ఉండి అన్ని అనుమతులు ఉన్నాయో లేదా అని తెలుసుకుని ప్లాట్లు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంది. రూరల్ మండలం గ్రామాల్లో కుప్పలు తెప్పలుగా అనధికార లే ఔట్లు, భవనాలు వెలుస్తున్నా సంబంధిత గ్రామ, మండల స్థాయి రెవిన్యూ, పంచాయితీ అధికారులకు సమాచారం తెలియదా? తెలిసినా చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారో అర్థం కాని పరిస్థితి. పత్రికల ద్వారా అనధికార లే ఔట్లు వెలుగులోకి తెచ్చినప్పుడు అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటున్నారు తప్ప, వారికి ముందే సమాచారం తెలిసిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ఆయా అధికారులకే తెలియాలి. రూరల్ మండలంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా వ్యవసాయ భూములు, వంకఫోరం భూముల్లో వేసిన మరిన్ని అనధికార లే ఔట్లు, వాటి సర్వే నెం.లతో సహా త్వరలో సూర్యదినపత్రికలో మరిన్ని కథనాల ద్వారా వెలుగులోకి తేస్తాం.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 6301107116

## ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన



మడకశిర, మేజర్ న్యూస్ :.మండల పరిధిలోని గోవిందా పురం పంచాయతీ దిన్నెమీద పాళ్యం గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు..అనంతరం ఆయన ఆలయ అర్చకులతో స్వామి వారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి తీర్థ ప్రసాదలను అర్చకులు గుండుమల తిప్పేస్వామి కి అందచేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, రామకృష్ణప్ప, జై రామప్ప, మా లింగప్ప, గోపి, నాగరాజు, తిమ్మరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతీ ఒక్కరూ పాటించాలని వాహన చోదకులను పోలీసులు కోరారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ చేపట్టి రోడ్డు భద్రత నిబంధనల అమలుపై దృష్టి సారించారు. హెల్మెట్, సీట్ బెల్టు ధరించని వారిపై... త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, తదితర ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని కోరారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక..

- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురము మేజర్ న్యూస్: జిల్లా కలెక్టరేట్ లోని రెవిన్యూ భవన్లో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వైసీపీ బలోపేతంలో యువత పాత్ర కీలకం

- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి - కేసులు, బెదిరింపులకు ఎవరూ భయపడొద్దు - వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో యువజన విభాగం కీలక పాత్ర పోషించాలని వైసీపీ అనంత పురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న కనకదాస కళ్యాణ మండపంలో వైసీపీ యువ జన విభాగం నేతల ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన అనంత వెంకటరామిరెడ్డి.. వైసీపీ బలోపేతంపై వారికి దిశానిర్దేశం చేశారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత వైఎస్ జగన్ ఎదుర్కొన్న కష్టాలను వివరించారు. ప్రతిపక్షంగా ఉన్నప్పుడు యువజన విభాగం ఎలాంటి పాత్ర పోషించిందో తెలియజేశారు. అధికారంలోకి వచ్చాక ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. యువత అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని తెలియజేశారు. వైసీపీ హయాంలో గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా మేనిఫెస్టోను అమలు చేశామని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్నా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోరాటాలు చేయడానికి ఎవరూ భయపడొద్దని తెలిపారు. అధికార పార్టీ నేతల



బెదిరింపులు, అక్రమ కేసులపై కలిసికట్టుగా పోరాటం చేద్దామన్నారు. మనలో ఎవరికి ఇబ్బంది వచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని చెప్పారు. సోషల్ మీడియాను సమర్థవంతంగా వాడుకుని ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఒక రాజకీయ పార్టీగా వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షానే నిలుస్తుందని స్పష్టం చేశారు.

ఇప్పటికే రైతు సమస్యలు, విద్యుత్ చార్జీల పెంపుపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేశామని, ఎవరూ ఊహించని విధంగా స్పందన వచ్చిందన్నారు. ఫిబ్రవరి 5వ తేదీన విద్యార్థుల సమస్యలపై నిర్వహించే 'ఫీజు పోరు'కు పెద్ద ఎత్తున యువత తరలిరావాలని పిలుపునిచ్చారు. వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటబాట పడదామని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 5వ తేదీన జరిగే ఫీజుపోరుకు అందరూ సమాయత్తం కావాలని తెలిపారు. అనంతరం ఫీజు పోరుకు సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో యువజన విభాగం అనంతపురం, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులు శ్రీనివాస్ దత్తా, అబ్దుల్ బషీద్, తలారి చరణ్, రవి, వైసీపీ యువజన విభాగం నాయకులు సురేష్, లోకనాథ్‌రెడ్డి, బుల్లె జగదీష్, వినీత్, మణికంఠ రాయల్, కిరణ్, చంద్రశేఖర్, బిల్లే నాగార్జున, మైను, సాకే కుమార్ పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో అనంతపురం నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా నిర్వహించారు. సి.ఐ కనుమూరి సాయినాథ్ పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది వెళ్లి స్థానిక ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్, ఆదర్శనగర్ , శ్రీనగర్ కాలనీ, తదితర ప్రదేశాలలో డ్రోన్లు ఆపరేట్ చేశారు. గ్యాంబ్లింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై ప్రత్యేక నిఘా ను పోలీసులు కొనసాగించారు.





## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### - ఏఐవైఎఫ్ నాయకుల పిలుపు- పట్టణంలో బైక్ ర్యాలీ

రాయదుర్గం, మేజర్ న్యూస్: ఈ నెల6,7,8,9 తేదీల్లో శ్రీకాకుళం జిల్లాలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు కావలి కొట్రేష్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ ఆర్ అండ్ బి అతిథిగృహం నుండి లక్ష్మీ బజార్, పాత బస్టాండ్ ,వినాయక సర్కిల్ మీదుగా కణేకల్లు రోడ్డు వరకు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని, గొప్పగా హామీలు ఇచ్చారని ఆరోపించారు. అయితే అధికారం చేపట్టిన తర్వాత వాటన్నిటిని గాలి వదిలేసారని , బడ్జెట్ సమావేశాల్లో కూడా నిరుద్యోగులకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి హామీ ఇవ్వకుండా మొండి చేయి చూపారని విమర్శించారు. రాష్ట్రంలో మెడికల్ మాఫియా చెలరేగి పోతోందని, మెడికల్ మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, ఆన్లైన్ బెట్టింగ్ రమ్మీ యాప్ లను నిర్మూలించి ఆన్లైన్ మోసాలను రూపుమాపాలని, కల్తీ ఆహార పదార్థాలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యలను రాష్ట్ర మహాసభల్లో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూక అధ్యక్షులు కుమార్, కోశాధికారి నవీన్ ,సహాయ కార్యదర్శి నాగయ్య , శంకర్ ,సురేష్ ,మారేష్ ,హుస్సేన్ ,గంగాధర్ ,వినయ్ ,అల్తాఫ్ ,వసంత్, లోకేష్ ,విఠల్ , అజయ్, చరణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలకు తరలిన నాయకులు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పీఎం రాష్ట్ర మహాసభలు జరుగుతున్న నెల్లూరుకు పుట్టపర్తి సిపిఎం సిఐటియు నాయకులు తరలి వెల్లారు. ఆదివారం ఇక్కడి నుంచి రైలులో బయలుదేరి వెల్లారు. నెల్లూరులో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మండల సిఐటియు సిపిఎం నాయకులు పైపల్లి గంగాధర్, పెదపల్లి బాబా మాట్లాడుతూ గత రెండు రోజులుగా మహాసభలు జరుగుతున్నాయన్నారు. సోమవారం నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో విఆర్ కళాశాల మైదానంలో భారీగా బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ మహాసభ రాష్ట్రంలో సిపిఎం దాని అనుబంధ సంఘాలు బలోపితం భవిష్యత్తును పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలు రాష్ట్ర నాయకులు తీర్మానించడం జరుగుతుందన్నారు. పార్టీ నిర్ణయం ను బట్టి ఉద్యమాలు ఉంటాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడం రైతు, కూలి, కార్మిక వర్గాల ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేయడానికి మహాసభలు దిశ దశ నిర్దేశిస్తాయన్నారు. మహాసభలకు బయలుదేరిన వారిలో ఆ పార్టీ నాయకులు, సిఐటియు నాయకులు, రమేష్, సుధాకర్, రఘు, నారప్ప, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 22వ రాష్ట్ర మహాసభలు శ్రీకాకుళం జిల్లా లో ఈనెల 6,7,8,9 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభ నిరుద్యోగులు ఏఐవైఎఫ్ నాయకత్వం పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ నుండి ప్రధాన కూడళ్లలో ఏఐవైఎఫ్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ... దేశంలో నిరుద్యోగం తాండవిస్తుందని, ఉద్యోగ,ఉపాధి కల్పనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. 22వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సమగ్ర యువజన విధానం, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ నూతన పరిశ్రమలలో యువతకు ఉపాధి, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి చేయాలని కోరారు. రాష్ట్రంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలనీ, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని 20 లక్షల నిరుద్యగులకు ఇంటి ఆంక్షలు లేకుండా ఎటువంటి ఆంక్షలు లేకుండా భృతి ఇవ్వాలని , ప్రభుత్వా శాఖల్లో ఖాళీ ఉన్నా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలనీ అన్నారు. ఎన్నో బలిదానాలతో పోరాడి సాధించిన సాధించిన విశాఖ ఉక్కు కర్మాగారం ప్రవేటికరణకు, మహిళల రక్షణ ,వివిధ సామాజిక ,ఆర్థిక రాజకీయ ,అంశాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో నగర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ శ్రీనివాసు, మన్సూర్, సాదిక్ వలి, దనుజయా, మబష, నబిరసూల్, గణేష్, మూజీర్ తదితరులు పాల్గొన్నారు.



# యనమల పల్లి రోడ్లపై ఏరులై పారుతున్న మురుగు

### - వ్యాధుల బారిన పడుతున్న గ్రామస్తులు - సైడ్ కాలువలు ఏర్పాటు చేయాలని డిమాండ్

### - సమస్యను పరిష్కరించడంలో అధికారులు, నాయకులు విఫలం

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** అది ఒక ఆధ్యాత్మిక ప్రదేశం. ఎంతోమంది విదేశీయులతో కిటికీటలాడే ప్రాంతం. కానీ జిల్లా హెడ్ కోటరైన ఆ మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. సంవత్సరాలు గడుస్తున్నా దాని గురించి పట్టించుకున్న నాథుడే లేడు. ఆ గ్రామంలో పారిశుధ్యం లోపించడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపైనే మురికినీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దుర్గంధం భరించలేకపోతున్నారు. ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, నాయకులు మారుతున్నారు, మున్సిపల్ కమిషనర్లు మారుతున్నారు. కానీ ఆ గ్రామంలో సమస్యను పరిష్కరించేనాథుడు కనిపించలేదు. అధికారులు నాయకులు ఈ సమస్యను పరిష్కరించడం మాని ఆ గ్రామస్తులకు మరో సమస్య తెచ్చిపెట్టారు. సమస్యలు ఏంటో తెలియాలంటే ఆ గ్రామానికి వెళ్లాల్సిందే..

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో పరిశుభ్రత... పైన పటారం లోన లొటారంగా తయారయ్యింది. పుట్టపర్తిలో ప్రధాన రోడ్లు బాగున్నప్పటికీ మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి 12, 13, 14 వార్డుల్లో గత పది సంవత్సరాలుగా నిత్యం మురుగునీరు వీధుల్లో పారుతున్నా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ఒక వర్షాకాలమే కాదు ఏడాది పొడుగునా ఈ గ్రామంలో రోడ్లపై పురుగునీరు ప్రవహిస్తూనే ఉంటుంది. ఎనుములపల్లి గ్రామంలో మూడు వార్డుల్లో కలిపి దాదాపు 2000 కుటుంబాలు, 5వేల జనాభాతో జీవిస్తున్నారు. రోడ్లపై నిత్యం మురుగు ప్రవహిస్తుండడంతో వీరంతా తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిత్యం రోడ్లపై నీరు పారుతుండడంతో పాచి పట్టి పోయాయి. అడుగు తీసి అడుగు బయట పెట్టలేకపోతున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు ఎక్కడ జారి కింద పడతామో అని ఆందోళన చెందుతున్నారు. డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్న ఆ గ్రామస్తులకు, అధికారులు మరో సమస్య తెచ్చిపెట్టారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ప్రతి వీధికి సిమెంటు రోడ్లు వేసింది. కాని తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం సహాయంతో 100 కోట్ల నిధులతో ప్రతి ఇంటికి మంచి నీటిని అందించాలని "అమృత్ పథకాన్ని" ప్రవేశపెట్టింది. దీనికోసం పైప్ లైన్ వేయడానికి ప్రతి వీధిలోను ఉన్న సిమెంటు రోడ్లను పగలగొట్టి గోతులమయం చేసి నాశనం చేసింది. ఇప్పుడు ఎనుములపల్లి గ్రామంలో ఎక్కడ చూసినా రోడ్లు అన్నీ గోతులుపడ్డాయి. మురుగు నీరు అందులో చేరుతుండడంతో దోమలు ఉత్పత్తి అవ్వడమే కాక దుర్వాసన వెదజల్లుతోంది. ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. సైడ్ కాలవలు, రోడ్లు నిర్మించాలని మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

వృద్ధురాలినైన నేను ఈ రోడ్లలో ప్రయాణించాలంటే భయంగా ఉంది. రెండు రోజుల క్రితం ఈ రోడ్లో వస్తూ కాలు జారి కిందపడ్డాను. గాయాల పాలయ్యాను. ఇలా నేనొక్కరే కాదు చాలామంది ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యే, అధికారులు స్పందించి మురుగు కాలువలు ఏర్పాటు చేస్తే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.
లక్ష్మమ్మ, గ్రామస్తురాలు, ఎనుములపల్లి



డ్రైనేజీ సమస్యను పరిష్కరించమంటే అధికారులు నాయకులు మరో సమస్యను తెచ్చిపెట్టారు. వీధుల్లో రోడ్లు ఎక్కడికక్కడ పగలగొట్టడంతో మురుగునీరు అందులో చేరుతోంది. ఆ గోతుల్లో పడి కాళ్లు చేతులు విరుగగొట్టుకుంటున్నాం. దోమలు అధికమయి రోగాల బారిన పడుతున్నాము. మున్సిపల్ అధికారులు కూడా గ్రామంలో ఫాగింగ్ చేయక 10 సంవత్సరాలు అవుతోంది. మా సమస్యను ఉన్నతాధికారులే పరిష్కరించాలని, మురుగునీటి కాలువలు, రోడ్లు ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను. కిష్టప్ప, గ్రామస్తుడు, ఎనుములపల్లి



ఈ సమస్యపై ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్లకు ఎన్నిసార్లు చెప్పినా స్పందించడం లేదు. ఈ సమస్యతో గ్రామస్తులు మొత్తం తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎస్సీ , బీసీ కాలనీల్లో మురుగు రోడ్లపై పారుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు అందులోనే నడుచుకుంటూ వెళుతున్నారే కానీ సమస్యను మాత్రం పరిష్కరించడం లేదు. ప్రజలు తరచుగా వ్యాధుల బారిన పడుతున్నాగాని, అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం సిగ్గు చేటు. వెంటనే చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నాను.
గంగాద్రి, సీపీఎం నాయకుడు, పుట్టపర్తి



# యువత భవితకు అండగా శివక్రిష్ణ ఛారిటబుల్ ట్రస్ట్

### - ట్రస్ట్ కార్యాలయ భవనం కోసం భూమి పూజ కార్యక్రమం

### - ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్న ట్రస్ట్ సభ్యులు

**నార్పల,మేజర్ న్యూస్ :** గ్రామీణ యువత ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ కృషి చేస్తుందని ఆ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు మెల్లంపూటి సూర్యప్రకాష్ పేర్కొన్నారు. ఆదివారం నార్పల మండల కేంద్రంలో శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని భావించి దాదాపు 8 సంవత్సరాలుగా వందలాది మంది పేద విద్యార్థుల విద్యకు సహకారం అందిస్తూ,దాదాపు 30 మంది పేద విద్యార్థులను దత్తత తీసుకుని చదివించడం జరుగుతోందని అన్నారు. ఇదే తరుణంలో ట్రస్ట్ సేవలు సమాజాభివృద్ధికి తోడ్పడేలా మరో అడుగు ముందుకు వేసి ప్రభుత్వ రంగ ఉద్యోగ పోటీ పరీక్షలైన గ్రూప్స్, ఎస్సై, కానిస్టేబుల్ వంటి తదితర ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించేందుకు శాశ్వత భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టి భూమి పూజ కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి కొండిశెట్టి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు లగినేని నాగరాజు, బాబాఫక్రుద్దీన్, శాంతప్రకాష్ రెడ్డి, పసుపులేటి లక్ష్మీనారాయణ, ఈడిగ శ్రీధర్, బుడెన్ ఖాన్, ఇండ్ల రంగనాథ్, విశ్వనాథ్ రెడ్డి, చామలూరు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, రాము, గూగూడు లక్ష్మిరెడ్డి, ఎల్లుట్ల శ్రీనివాసులు, బింగి తిరుపతయ్య, గొల్ల చంద్ర, తుంపెర నాగరాజు పాల్గొన్నారు.





## 7న చలో హైదరాబాద్‌కు తరలిరండి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనలో భాగంగా ఈనెల 7వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించనున్న లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదివారం మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాలకు పైగా అలుపెరగని పోరాటం చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించారని పేర్కొన్నారు. హైదరాబాదు లో నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని నాయకులు, మాదిగలు, ఎం ఇ ఎఫ్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంజనప్ప, బావన్న, కిష్టప్ప, నరసింహులు, లక్ష్మీపతి, నరసింహులు, రమణ, కళాకారుల సంఘం యువ నాయకుడు డాక్టర్ రామ్మోహన్, యువకులు పాల్గొన్నారు

## దైవ దర్శనంకు వెళ్ళి కొండపై గుండెపోటుతో వ్యక్తి మృతి

### – మానవత్వం చాటుకున్న పోలీస్,108 సిబ్బంది





శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్ర సమీపంలోని శ్రీ రుషింగమయ్య కొండపైకి మాఘమాసం సందర్భంగా దర్శనం కోసం అనంతపురం నగరంనకు చెందిన గుండ్ల ప్రకాష్ అనే వృద్ధుడు రుసింగమయ్య స్వామి కొండ ఎక్కుతున్న సమయంలో గుండెపోటు రాగా అక్కడికి అక్కడే మృతి చెందాడు.ఆయన వెంటవున్న కుటుంబ సభ్యులు 100,108కీ ఫోన్ చేసి విషయం తెలియజేశారు.మృతదేహాన్ని కొండమీద నుంచి కానిస్టేబుల్ రామాంజనేయులు, నరేష్,108 పైలెట్ శివయ్య, టెక్నీషియన్ కేశవ మానవ దృక్పథంతో కొండపై నుంచి దాదాపు 3కిలోమీటర్ల మేర మోసుకుని రావడం జరిగింది.సాటి మనిషికి సహాయం చేయాలనే సంకల్పంతో శవాన్ని మోసుకవచ్చిన 100 పోలీస్ శాఖ రామాంజనేయులు,నరేష్ లకు మరియు 108 సిబ్బంది శివయ్య,కేశవలకు మండల ప్రజలు ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.ఈ సంఘటనలో మానవత్వం చూపించిన కానిస్టేబులు రామాంజనేయులు,నరేష్,108 సిబ్బంది శివ, కేశవ వీరు చూపించిన మానవత్వం పలువురికి ఆదర్శంగా నిలవాలని వారి మిత్ర బృందం ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.

## ఇళ్ల స్థలాల కోసం సిపిఐ ఆధ్వర్యంలో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాల కోసం అనంతపురం అర్బన్ పరిధిలోని రుద్రంపేట పంచాయతీలోని చంద్రబాబు నగర్ ,పంతుల కాలనీ ,విమల ఫరూక్ నగర్ కాలనీలలో ప్రజల నుంచి సిపిఐ ఆధ్వర్యంలో అర్జీల స్వీకరణ సిపిఐ నగర సహాయ కార్యదర్శి అల్లిపీరా అధ్యక్షతన స్వీకరించారు. ముఖ్యఅతిథిగా సీ జాఫర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇళ్ల స్థలాల మంజూరు, పక్కా గృహాలు నిర్మాణం చేయడానికి పథకం అమలుకు శ్రీకారం చుడుతోందని, అందుకోసం అర్హులందరికీ ఇళ్ల స్థలాల కోసం అర్జీలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి బి. రమణ, చంద్రబాబు నగర్ శాఖ కార్యదర్శి ఖాజాముద్దీన్, నగర కార్యవర్గ సభ్యులు పీ మునాఫ్, కే చాంద్ బాషా ,తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం

### – ప్రశ్నిస్తారా ?సాగిలబడతారా? కూటమి ని ప్రశ్నించిన సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలను అడియాశలు చేస్తూ మరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్ లో నైనా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ప్యాకేజీ వంటి విభజన హామీలను నెరవేర్చకుండా వంచించారని దుయ్యబట్టారు. అదేవిధంగా విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి, ట్రిబుల్ ఐటీ, గిరిజన యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ, కడప స్టీల్ ప్లాంట్, వెనుకబడిన జిల్లాల నిధులు, రాజధాని నిర్మాణానికి సంబంధించిన నిధుల మంజూరు ఊసే లేదని ఆరోపించారు. గత బడ్జెట్లో రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలను వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించినా , ఈ బడ్జెట్లో ఈ ప్రాంతాలకు ఒక పైసా కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ముఖ్యంగా మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ సభ్యుల మద్దతుతో బిజెపి కేంద్రంలో అధికారంలో ఉందని, తద్వారా ఆంధ్రప్రదేశ్ కు ఈ బడ్జెట్ లో ఎక్కువ బడ్జెట్ ను కేటాయిస్తారని ఆశించిన ప్రజానీకానికి బిజెపి ప్రభుత్వం నిరాశను మిగిల్చిందని విమర్శించారు. దీనిపై కూటమిలో ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మద్దతు ఉపసంహరించుకున్న నితీష్ కుమార్ ప్రభుత్వం ఉన్న బీహార్ కేమో వేల కోట్ల రూపాయలు బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, కానీ మద్దతు కోసం సాగిలపడి వారు ఏమి చెప్పినా వింటూ వస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఏమో బిజెపి ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఏమాత్రం బడ్జెట్ ను కేటాయించకపోవడంపై కూటమిలో ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కనీసం నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ పేరు కూడా ప్రస్తావించకపోవడం శోచనీయమని ఎద్దేవా చేశారు. మరి పార్లమెంట్లో ఉన్న టీడీపీ, జనసేన ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఆంధ్రప్రదేశ్ కు జరుగుతున్న అన్యాయంపై ఎందుకని గొంతు విప్పి ప్రశ్నించలేక పోతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బీజెపి పట్ల తమ వైఖరి ఏంటో స్పష్టంగా ఏపీ ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# నిస్సహాయులకు దుప్పట్ల పంపిణీ..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్ .ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో ఉన్న నిస్సహా యులకు గత నాలుగు రోజులుగా దుప్పట్లు పంపిణీ చేశారు. మా అన్నయ్య ప్రవాస భారతీయులు వారి పుట్టినరోజును పురస్కరించుకొని వారి సహకారంతో అలాగే వాణిశ్రీ, బద్రీనాథ్ వారి కుమార్తె మేఘన పుట్టినరోజును పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేసామ న్నారు. చలికి ఇబ్బందులు పడుతున్న నిస్సహాయుల పరిస్థితిని గమనించి బాధ్యతగా దుప్పట్లు అందించామన్నారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ఆలయాలు, నగర శివారు, ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, శ్రీ కంఠం, సప్తగిరి సర్కిల్, పాతూరు తదితర ప్రాంతాల్లో ఉన్న నిస్సహాయులకు దుప్పట్లను అందించామని తెలిపారు. వారితో కాసేపు మాట్లాడి వారి బాధలను కుటుంబ పరిస్థితుల వివరాలను తెలుసుకున్నామన్నారు. ఎంతోమంది నిస్సహాయులు ఎక్కువ శాతం కుటుంబాన్ని కోల్పోయిన వారే ఉన్నారని తెలిపారు. మన పరిస్థితులు ఎలా ఉన్నా కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని వారికి సూచించారు. కుటుంబంతో కలిసి ఉన్నప్పుడే మానవ జీవితానికి అర్థం ఉంటుందని అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యులు నిస్సహాయులుగా మారటానికి అవకాశం లేకుండా కలిసిమెలిసి ఉండాలన్నారు. కుటుంబంలో ఒక్కరిని నిర్లక్ష్యం చేసిన నిసహాయకులుగా మారే అవకాశం ఉందని, కాబట్టి ప్రతి ఒక్కరు గమనించి బాధ్యతగా కుటుంబాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ, శివ రాజ ప్రసాద్, మనోజ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆపస్ ఆవిర్భావ దినోత్సవం




అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఆపస్ ఆవిర్భావ దినోత్సవం మరియు,వసంత పంచమి, అహల్యభాయ్ హెూల్కర్ జయంతి వేడుకలు ఆపస్ జిల్లా కార్యాలయం( కోర్టు రోడ్డు, అనంతపురం )నందు నిర్వహించడం జరిగింది. జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి కళ్యాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విద్యా దాయిని అయిన సరస్వతి పుట్టిన రోజును వసంత పంచమిగా జరుపుకుంటామని ఈరోజు నుంచి వసంత రుతువు ప్రారంభమవుతుందన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఫిబ్రవరి 2, 1982 సంవత్సరంలో ప్రారంభించారు, సంస్థాపన దినోత్సవం ను మనం ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంస్థ ఆపస్ అన్నారు .రాష్ట్ర గౌరవ సలహాదారులు వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న మనం సరస్వతి పుత్రులమని ఈరోజు సరస్వతి పూజ చేసుకోవడం మన కర్తవ్యం అన్నారు.తరువాత అహల్యబాయ్ హెూల్కర్ 300 వ జయంతి ఘనంగా నిర్వహించి ఆమె గురించి నాయకులు వివరించడం జరిగినది. అనంతరం సరస్వతి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణ స్వామి,సీనియర్ నాయకులు భాస్కరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి ఎస్ పి నాయుడు, జిల్లా కార్యదర్శులు ఆదిశేష మరియు రమేష్, ఉమా మహేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు వరదరాజులు, చిక్కీరప్ప, వెంకటేశులు, పోతులయ్య,వీర ఓబులు తదితరులు పాల్గొన్నారు.

# 16న నిరుద్యోగులకు జాబ్ మేళా

## - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఉద్యోగ యువతకు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు కోసం భారీ మెగా మేల నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఆదివారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈనెల 16న పుట్టపర్తి టిడిపి పార్టీ కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో వివిధ కంపెనీల ప్రతినిధులు 50 వరకు పాల్గొంటారన్నారు. ఈ 50 కంపెనీలలో సుమారు 2000 ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. 10, ఇంటర్, ఏదైనా డిగ్రీ కల వారందరూ అరుపులైనన్నారు. ప్రముఖ కంపెనీ ప్రతినిధులు పాల్గొంటున్న ఈ జాబ్ మేళా 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతీ ఆన్లైన్ లో రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుకు విద్య మీ సర్టిఫికెట్, ఆధార్, ధ్రువీకరణ పత్రాలు జతపరచాలన్నారు. మరిన్ని వివరాలకు 9676739851 లేదా 9347860852 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు అన్నారు.

# ఘనంగా సిఅండ్ ఐజి మిషన్ చర్చ్ సెక్రెటరీ ఐకాస్ పాల్ పుట్టినరోజు వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో సి అండ్ ఐ జి. మిషన్ చర్చ్ కి 11సార్లు ఏకగ్రీవంగా సెక్రెటరీగా ఎన్నికైన తలారి ఐకాస్ పాల్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి యువత ఏర్పాటు చేసిన 30 కేజీల కేక్ కటింగ్ నిర్వహించి ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పుర ప్రముఖులు సి అండ్ ఐ జి మిషన్ చర్చి కమిటీ సభ్యులు, ఐసాక్ పాల్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలారి ఐసాక్ పాల్ కుటుంబ సభ్యులు, సీ అండ్ ఐజి మిషన్ చర్చ్ కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం

## సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని కనేకల్లు సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలను అడియాసలు చేసింది. కేంద్ర బిజెపి మరోసారి చేసిన ఈ ద్రోహానికి వ్యతిరేకంగా నిరసన చేయాలని సిపిఎం పార్టీ పిలుపు నిచ్చింది అన్నారు. ఈరోజు కేంద్ర బడ్జెట్ ను పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఏపికి కేంద్రం మళ్లీ మొండి చేయి చూపించింది. ప్రత్యేకహొదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ వంటి విభజన హామీలను పక్కన పెట్టింది. విభజన చట్టం ప్రకారం వచ్చిన ఏ జాతీయ విద్యా సంస్థకు కేటాయింపులు చేయలేదు. విశాఖ రైల్వే జోన్, ఎన్ ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటి, ఐఐఎస్ ఈఆర్, గిరిజన యూనివర్శిటీ, సెంట్రల్ యూనివర్శిటీ, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, వెనుకబడిన జిల్లాల నిధులు, రాజధాని నిర్మాణానికి నిధుల ఊసేలేదు, రాజధాని నిర్మాణానికి గతంలో ప్రకటించిన ప్రపంచ బ్యాంక్ రుణాన్నే పదే పదే ప్రస్తావించారు తప్ప కొత్తగా కేటాయింపు లేదు అన్నారు. గత బడ్జెట్లో రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం జిల్లాలను వెనుకబడిన ప్రాంతాలగా గుర్తించినా ఒక్కపైసా ఇవ్వలేదు అన్నారు. ఈ బడ్జెట్లో వాటి ఊసు కూడా లేదు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులను కూడా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలి. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అన్ని పార్టీల ఎంపిలు కేంద్రాన్ని నిలదీయాలి అన్నారు. ఈ దగాకోరు బడ్జెట్ను రాష్ట్ర ప్రజలు వ్యతిరేకించాలి అన్నారు. అయితే మరోవైపు వైజాగ్ స్టీల్ ప్లాంట్కు గతేడాది రూ.8,622 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత బడ్జెట్లో రూ.3,295 కోట్లు కేటాయించింది. అంటే గతేడాది కంటే బడ్జెట్ లో రూ.5,327 కోట్లను తగ్గించింది. ఆర్భాటంగా ప్రకటించిన రూ.11,440 కోట్లు ప్యాకేజీ ప్రస్తావన లేదు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ నిలుపుదల గురించి మాట్లాడకపోవడం మోసం చేయడమే. విభజన హామీల్లో భాగంగా ఉన్న కడప ఉక్కు ప్రస్తావన లేదు ఒక్క మాటలో చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్ ను ఈ బడ్జెట్ గాలికొదిలేసింది. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది రూ.5,512. 50 కోట్లు కేటాయిస్తే ఈసారి రూ.5,936 కోట్లు కేటాయించింది. అయితే పునరావాసం, పరిహారం ప్యాకేజీ గురించి స్పందించలేదు. రూ.55వేల కోట్లు తాజా అంచనాలకు రూ.33వేల కోట్లు తగ్గింది. నిర్వాసితులకు కోత విధించడానికే ప్రభుత్వం సిద్ధపడడం దుర్మార్గం అన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం తరిమెల గ్రామానికి చెందిన వీర శేఖర్ బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతూ మృతి చెందారు.విషయం తెలుసుకున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు తరిమెల గ్రామంలో వీరశేఖర్ మృతదేహాన్ని నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపారు. అనంతరం మృతుడి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.మృతుడి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి,మహేష్ ,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమార్ ,రంగస్వామి, తరిమెల ఉప సర్పంచ్ పుల్లయ్య,కత్తి నారాయణస్వామి,సోము తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కేంద్ర ప్రభుత్వం

## - కేంద్ర బడ్జెట్‌లో రైతులకు ప్రాధాన్యత

## - రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అంకాల్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు.. ముఖ్యంగా రైతులకు అండగా నిలుస్తోందని మరో మారు నిరూపితమైందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కర్నూలు జిల్లా ఇన్చార్జ్ అంకల్ రెడ్డి అన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రకటించిన అనంతరం అంకల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రజలందరికీ ఫలాలను అందించే విధంగా ఉందని, ఈ బడ్జెట్ ప్రజా రంజకమైన బడ్జెట్ అని అన్నారు. ముఖ్యంగా రైతులకు అత్యంత ప్రయోజనం చేకూర్చేలా ఈ బడ్జెట్ ఉందని, గత పది సంవత్సరాలుగా దేశంలో అమలు చేస్తున్న సంస్కరణల ఫలితం నేడు కనపడుతోందని అన్నారు. సామాన్యులకు ఇన్కమ్ టాక్స్ లో అనేక రైతులు ఇవ్వడం, పప్పుధాన్యాలకు ప్రమోట్ చేయడం కోసం స్వయం సమృద్ధి పథకం ప్రవేశపెట్టడం, పళ్ళు, కూరగాయలు పండించే వారికి ప్రత్యేక అవకాశాలు కల్పించడం, ప్రతికి జాతీయ మిషన్ ఏర్పాటు చేయడం ద్వారా రైతులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని రూ. 3 లక్షల నుండి రూ 5 లక్షల కు పెంచడం ద్వారా 7.7 కోట్ల మంది రైతులకు లబ్ధిని కలిగించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతులకు ఇప్పటికే బడ్జెట్ సంబంధం లేకుండా రూ.3 లక్షల కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఈ విషయమై బడ్జెట్ సమావేశంలో రెగ్యులర్ చేయడం జరిగిందన్నారు. గడచిన ఏడు నెలలుగా కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేకూరుస్తున్న ప్రయోజనాలను బడ్జెట్ లో పొందుపరచడం ద్వారా దానికి స్వయం ప్రతిపత్తి కల్పించడం జరిగిందని అన్నారు. ప్రజారంజక బడ్జెట్ ను అందించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అంకల్ రెడ్డి తెలిపారు.

# కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి మళ్ళీ టోపీ

## - తాడిపత్రి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి సూర్యనారాయణరెడ్డి



తాడిపత్రి, మేజర్ న్యూస్: గత 10 సంవత్సరాలుగా ప్రతి కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం చేసినట్లుగానే ఈ ఏడాది బడ్జెట్ కూడా మోడీ ప్రభుత్వం అన్యాయం చేసిందని తాడిపత్రి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదా అమలు చేస్తామని బడ్జెట్ సందర్భంగా చెప్పలేదనీ..విభజన చట్టంలో సెక్షన్ 46 ప్రకారం రాయలసీమకు, ఉత్తరాంధ్రకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు విడుదల చేయాలని కానీ బడ్జెట్ లో కేటాయించలేదన్నారు. విభజన చట్టంలో 13 షెడ్యూల్ ప్రకారం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరగాలనీ.. దీని గురించి బడ్జెట్ లో ప్రస్తావించలేదన్నారు. విభజన చట్టంలో 13 వ షెడ్యూల్ ప్రకారం దుగ్గరాజపట్నం ఓడరేవును కేంద్రం నిర్మించాలని దీని గురించి కూడా బడ్జెట్లో ప్రస్తావించలేదని..విభజన చట్టం ప్రకారం విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులను కేంద్రం నిర్మించాలి కానీ దీనిపై కూడా బడ్జెట్ లో ప్రస్తావించలేదని మండిపడ్డారు. విభజన చట్టంలో సెక్షన్ 90 ప్రకారం పోలవరం జాతీయ ప్రాజెక్టు దీనిని 45.72 మీటర్ల (150 అడుగులు) ఎత్తులో కేంద్ర ప్రభుత్వం నిర్మించాలని ఎప్పుడో పూర్తి అవ్వాల్సి ఉందని అన్నారు. 41.15 మీటర్లు (135 అడుగులు) ఎత్తులో నిర్మిస్తామని బడ్జెట్ లో చెప్పడం శోచనీయమన్నారు. ఆ ఎత్తులో నిర్మిస్తే కేవలం బ్యారేజిగా మిగిలిపోతుందని అన్నారు. విభజన చట్టంలో సెక్షన్ 94 ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాజధానిలో రాజ్ భవన్, సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ భవనాల నిర్మాణానికి, మౌలిక సదుపాయాలకు గ్రాంట్ ఇవ్వాలన్న వాటి ప్రస్తావన బడ్జెట్ లో లేదన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఉన్నా రాష్ట్రానికి అన్యాయం జరగడం శోచనీయం అని అన్నారు.